నవతెలంగాణ 1
సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట
శనివారం 14 జనవరి 2023



మహిళా సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

నవతెలంగాణ-గజ్వేల్



మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్నారని ఎఫ్డీసీ చైర్మెన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో కౌన్సిలర్ షాహినా సమీర్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం మహిళలపై పేరిట అమలు చేస్తున్నారన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలనేదే కేసీఆర్ లక్ష్యమ న్నారు. విద్యా వైద్య, వైజ్ఞానిక, సాంకేతిక నిపుణుల గా మారాలని కోరారు. మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదిగిన రాష్ట్రాలు అభివృద్ధి చెందుతున్నాయని ఆయన గుర్తు చేశారు. కౌన్సిల్ ఉప్పల మెట్టయ్య, భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, అత్తిలి శ్రీనివాస్, గంగిశెట్టి చందన రవీందర్, మార్కెట్ డైరెక్టర్ మతిన్, బీఆర్ఎస్ నాయకులు విరాసత్, నవాజ్, హైమద్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-కోహిర్



మండల పరిధిలోని పర్షపల్లి గ్రామంలో ఇంటింటికి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మాణిక్‌రావు శుక్రవారం పంపిణీ చేశారు. అన్ని వర్గాల వారికి అండగా ఉండేందుకే రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు తీసుకువచ్చి పేద ప్రజల కష్టాలను తీరుస్తుందన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని కోరారు. ఆత్మ కమిటీ చైర్మెన్ పెంటారెడ్డి, బీఆర్ఎస్ కోహిర్ మండల అధ్యక్షులు కే నర్సింహులు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బంటు రామకృష్ణ, పర్శపల్లి గ్రామ సర్పంచు బంటు తుల్జమ్మ, నాయకులు, ఇజ్రాయేల్ బాబీ, ఆయ గ్రామాల ప్రజాప్రతినిధులు, సర్పంచులు నాయకులు తదితరులు ఉన్నారు.



గీతా గోపాల్ రెడ్డి కళాశాలలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్ మయూరి నగర్ కాలనీ లో గల గీత భూపాల్ రెడ్డి జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థినులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామచంద్రాపురం భారతినగర్ కార్పొరేటర్‌లకు పుష్ప నగేష్, సింధు ఆదర్శ్ రెడ్డిలు పాల్గొని ఉత్తమ ముగ్గులు వేసిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పేద కుటుంబాలకు ఎంపీపీ రవీందర్ గౌడ్ సాయం

నవతెలంగాణ-జిన్నారం

రెండు నిరుపేద కుటుంబాలకు జిన్నారం ఎంపీపీ దమ్మ గౌని రవీందర్ గౌడ్ శుక్రవారం ఆర్థిక సాయం అందించారు. ఈ మేరకు మండల కేంద్రమైన జిన్నారానికి చెందిన పుట్టి సత్తయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. కాగా మృతుని కుటుంబానికి రూ.5వేలు అందజేయించారు. అలాగే కొర్లకుంటకు చెందిన నకిర్తి రాజు మృతి చెందడంతో రూ.5000 ఆర్థికసాయం ఎంపీపీ ప్రతినిధి బృందం అందించారు. నల్తూర్ ఉప సర్పంచ్ రమేష్, లక్ష్మణ్, పల్నాటి భాస్కర్, సంజీవ, ఎల్లయ్య, యనగంగ్ల నరేందర్, వడ్ల నరేష్, వీరేష్, శ్రీకాంత్, అనిల్, రాజు, దశరథ్, భాస్కర్, వెంకటేష్ లు.పాల్గొన్నారు.



నస్తీపూర్‌లో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ-హత్నూర

మండలంలోని నస్తీపూర్‌లో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు వరిగుంతం కృష్ణ ఆధ్వర్యంలో గత మూడ్రోజులుగా క్రికెట్ టోర్నమెంట్ జరుగుతున్నది. అయితే శుక్రవారం సెమీ ఫైనల్స్ గెలిచిన జట్లకు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌లను కృష్ణ చేతుల మీదుగా అందజేశారు. నాగుల్దేవులపల్లి, సాధుల్ నగర్ జట్లు ఫైనల్‌కి చేరాయి. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ.. నేడు జరగబోయే ఫైనల్ మ్యాచ్‌లో.. విజేతలకు ప్రైజ్ మనీ ఇవ్వడానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి వస్తున్నారన్నారు. నస్తిపూర్ క్రికెట్ ఆర్గనైజర్స్ ప్రవీణ్, రమేష్, గణేష్, నరేష్, నర్సింలు, నస్తీపూర్ ప్రీమియర్ క్రికెట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



చీక్ మద్దూరులో గ్రామసభ

నవతెలంగాణ-హత్నూర

మండలంలోని చీక్ మద్దూర్ గ్రామంలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షతన శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏషియన్ పెయింట్స్ అంబుజా సిమెంట్ ఫౌండేషన్ ప్రాజెక్టు అధికారి వెంకటేశ్వర్లు, హాజరై మాట్లాడారు. ఏషియన్ పెయింట్స్ అంబుజా సిమెంట్ వాటర్ ఫౌండేషన్ వారి సహకారంతో.. చెరువుకుంటల మరమ్మతులు, వాటర్ షెడ్, కమ్యూనిటీ గుంతల కోసం సాయం చేస్తామన్నారు. రైతులు పొలాల వద్ద వాటర్ షెడ్ కమ్యూనిటీ గుంతలు తీసుకోవాలని.. వాటితో వాటర్ స్టోరేజ్ అవడంతో బోర్లు పోయకపోయినా ఈ గుంతల నుంచి నీటిని సాగుకు వాడుకోవచ్చు అన్నారు. చెరువులో నుంచి నల్ల మట్టిని రైతులు తమ పొలాలకు ఉచితంగా తరించడానికి జెసిపి యంత్రాల సాయంతో ట్రాక్టర్లో తరలించుకోవచ్చన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఈనెల 18 నుండి కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. గ్రామంలో పరిశుభ్రత పాటించి తడి, పొడి చెత్త వేరు చేసి పరిసరాలను శుభ్రపరచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీశైలం, వార్డు సభ్యులు నగేష్ హుస్సేన్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



మాదారం మల్లన్న గుడికి రెండు లక్షల విరాళం

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని మాదారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మల్లికార్జున స్వామి దేవాలయానికి రజక సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ఎమ్ఆర్ యువసేన సభ్యుడు చిట్కుల్ వెంకటేష్ రూ.2 లక్షలను విరాళంగా అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకుడు నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో గ్రామ యాదవ సంఘం ప్రతినిధులు కుర్మ దుర్గయ్య, పెరుగు సీతారాం యాదవ్ ,రామకృష్ణ యాదవ్లకు అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి పూనుకోవడం.. అందుకు రూ.2లక్షలు చిట్కుల్ వెంకటేష్ ముదిరాజ్ విరాళంగా అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు టి.రాజాసింగ్, జిన్నారం మండల్ ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు గడ్డపోతారం శ్రీనివాస్, సత్యనారాయణ, బాలు, విష్ణు వెంకటేష్, రాజేంద్ర ప్రసాద్, నర్సింలు, లక్ష్మణ్, రఘు, భాస్కర్, రామకృష్ణ యాదవ్,పి దేవేందర్, ఐలెన్, గ్రామ మత్స్యశాఖ అధ్యక్షులు జలగిరి మల్లేష్, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తోట రామకృష్ణ, ఉపాధ్యక్షులు దోమ దేవేందర్ పాల్గొన్నారు.

సంక్రాంతి సంబురం



- నేడు భోగి మంటలు.. రేపు సంక్రాంతి
- దారులన్నీ వాహనాల రద్దీ.. బస్టాండ్స్ కిటకిట
- సంతంగుల సందడిలో పిల్లలు.. ముగ్గుల పోటీల్లో యువతులు
- ఊర్లల్లో సంక్రాంతి క్రీడోత్సవాలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంక్రాంతి సంబరం అంబరానంటుతోంది. భోగి, సంక్రాంతి, కనుము మూడు రోజుల పండుగ సందడి నెలకొంది. పండగ కోసం జనం ఊరి బాట పట్టారు. పల్లె ప్రయాణాలతో ప్రయివేట్, ఆర్టీసీ బస్సులు, టాక్సీలు రద్దీగా మారాయి. బస్టాండ్స్ ప్రయాణికులతో కిటకిటలాడు తున్నా యి. బజారుల్లో రంగులు, పండుగకు ఉపయోగించే పిండికొమ్ములు, ఆవుపేడ, రేగిపండ్లు, ఇతర వస్తువుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. చిన్న పిల్లల ఎగరేసే పంతంగుల దుకాణాలు వెలిశాయి. ఆడపిల్లలు ముగ్గుల పోటీల్లో నిమగ్నమ వ్వగా చిన్నారులు పతంగులాటతో బిజీ అయ్యారు. ఊర్లల్లో సంక్రాంతి క్రీడోవాత్సవాల్లో యువత క్రీడా స్ఫూర్తిని చాటుతుంది. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో ఉండే ఏపీ, కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన వాళ్లే కాకుండా తెలంగాణలో నిఇతర జిల్లాలకు చెందినవారు ఊర్లకు బయలుదేరి వెళ్లారు.

భోగి మంటలు.. రంగవళ్లులు.. గొబ్బెమ్మలు

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి సంబరం నెలకొంది. పొద్దునే భోగి మంటలతో పండగ సందడి మొదలైంది. ఏ వీధి చూసినా ఏ ఇంటిముందైనా రంగు రంగుల రంగవళ్లులే దర్శన మిస్తున్నాయి. భోగి మంటలేసే సాంప్రదాయం కొనసాగింది. ఆడపడుచులు పొద్దునే లేని ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులు పెట్టారు. తీరొక్క రంగవళ్లులకు రంగులద్దారు. పిండికొమ్మ, ఆవుపేడతో గొబ్బెమ్మలు పెట్టారు. పల్లెటూర్లన్నీ పండగ సందడి ఉట్టిపడింది. ఆడపడుచులు, బంధుమిత్రులతో ఇళ్లన్నీ కళక ళలాడిపోయాయి. డూడూ బసవన్న ఆటలు కనువిందు కొల్పాయి. ఆడపడుచులు రకరకాల పిండి వంటలు, స్వీట్స్ చేసుకున్నారు. ఊర్లల్లో ఇళ్లల్లో పింటివంటలు, స్వీట్స్ చేసు కోగా సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్, పటాన్‌చెరు, జహీరాబాద్, గజ్వేల్ వంటి పట్టణాల్లో అరిసెలు, సున్ని ఉండలు, పూత రేకులు, చక్రాలు, స్వీట్స్ విక్రయాలు జోరుగా సాగా యి. శనివారం భోగి పండగ, ఆదివారం సంక్రాంతి, సోమ వారం కనుమ పండుగ జరుపుకోనున్నారు. ఆదివారం సెల వు దినం పండగ రావడంతో మరింత సందడి నెలకొంది.

జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు..



భోగి, సంక్రాంతి పండగ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సూర్య భగవానుని గమనాన్ని బట్టి వచ్చే సంక్రాంతి పండగ అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నదని ఆయన పేర్కొన్నారు. కాలగమనంలో వచ్చే మంచి మార్పుకి సంకేతంగా సంక్రాంతి పండుగను జరుపుకుంటామన్నా రు. మూడు రోజులు జరుపుకున సంక్రాంతి పండు గకు ప్రత్యేకత ఉందన్నారు. జిల్లా ప్రజలందరూ ఆనందోత్స వాలతో పండుగను జరుపుకోవాలని కోరారు. అందరి ముంగిళ్లలో సంక్రాంతి శోభ వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

వ్యాపార సముదాయాల సందడి

సంక్రాంతి పండగ సందర్భంగా వివిద రకాల వస్తువుల క్రయవిక్రయాలతో వ్యాపార సముదాయాలు సందడిగా మారాయి. కిరాణం, సూపర్ మార్కెట్లు, స్వీట్స్ హౌస్, రంగుల వ్యాపారం, పంతంగులు, మాంజా ధారాల విక్రయాలు జోరుగా సాగాయి. పంతంగుల విక్రయాల కోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పట్టణాలు, మండల కేంద్రాల్లో ప్రత్యేక దుకాణాలు వెలిశాయి. పిల్లలు, పెద్దలు ఎగబడి కొనుగోలు చేస్తున్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా పిల్లలకు వారం రోజుల పాటు సెలవులు వచ్చాయి. దీంతో పిల్లలంతా పంతంగులు ఎగరేసుకుంటూ ఎంజాయి చేస్తున్నారు. సంగారెడ్డి, పటాన్ చెరు, జహీరాబాద్, సిద్దిపేట, మెదక్, గజ్వేల్ వంటి పట్టణాల్లో వ్యాపార సందడి బాగా ఉంది. పల్లెటూర్లలో ఇళ్లల్లోనే పిండి వంటలు చేసుకుంటారు. పట్టణాల్లో కూడా చేసుకుంటారు. అయితే సంక్రాంతి పండుగ కోసం ప్రత్యేకంగా చేసే పిండి వంటలు, స్వీట్స్ విక్రయాలు కూడా జోరుగా సాగుతున్నాయి. అరిసెలు, పూతరేకులు, చక్రాలు, ఇతర వంటల్ని చేసివిక్రయిస్తున్నారు. ఆన్‌లైన్ బుకింగ్ కూడా కొనసాగుతోంది.

వాహనాలన్నీ రద్దీ...బస్టాండ్లు కిటకిట

మూడు రోజులు పాటు జరుపుకునే సంక్రాంతి పండుగ కోసం పట్టణాల్లోంచి పల్లెటూర్లకు వెళ్లారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లోని పలు పట్టణాల్లో ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చి ఉంటున్న వాళ్లు అధికంగా ఉన్నారు. ఏపీ, కర్ణాటక, మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన వాళ్ల ఉన్నారు. వీళ్లల్లో ఏపీ, కర్ణాటకకు చెందిన వాళ్లంతా తమ ప్రాంతాలకు పండుగ కోసం వెళ్లారు. తెలంగాణలోని పక్క జిల్లాలకు చెందిన వాళ్లు కూడా సొంతూర్లకు వెళ్లారు. దీంతో ఉమ్మడి మెదక్ రీజియన్ పరిధిలోని అన్ని బస్‌స్టాండ్లు కూడా ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. ఆర్టీసీ బస్సుల్లో జనం కిక్కిరి వెళ్తున్నారు. ప్రయివేట్ బస్సులు, టాక్సీలు కూడా నడుపుతుండడతో పల్లెలకు వెళ్లే దారులన్నీ రద్దీగా మారిపోయాయి. పండగ సందర్భంగా అదనపు ఛార్జీలు వసూలు చేస్తుండడంతో జనం మీద బారం పడుతుంది. ముఖ్యంగా ఏపీకి చెందిన వాళ్లు ఆర్టీసీ బస్సులు సరిపోకపోవడంతో ప్రయివేట్ బస్సుల్లో వెళ్లారు. సీట్లు లేవనే నెపంతో అదనపు ఛార్జీలు వసూలు చేశారు.

ముగ్గుల పోటీలు, పంతంగులు, క్రీడోత్సవాలు

సంక్రాంతి పండును పురస్కరించుకుని మూడు రోజులుగా సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మూడు జిల్లాల్లోనూ ముగ్గుల పోటీలు, క్రీడా పోటీలు, పంతంగులాట లతో పిల్లలు, యువత నిమగ్నయయ్యారు. ఎటు చూసినా ఎగురుతున్న పంతంగులు, పిల్లల సందడే కనిపిస్తుంది. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాలు, పట్టణాల్లో విద్యార్థి, యువజన, మహిళా సంఘాలు, అసోషియేషన్ల ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడలు నిర్వహిస్తున్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ వంటి గ్రామీణ క్రీడోత్సవాల సందడి కనిపి స్తుంది. పట్టణాలు, పల్లెల్లోనూ ముగ్గుల పోటీలు నిర్వహి స్తున్నారు. పట్టణాల్లో వివిద కాలనీల వారిగా పోటీలు నిర్వహించడంతో యువతులు, మహిళలు ఎంతో ఆసక్తితో పాల్గొన్నారు.







కంటి వెలుగుపై మాక్ డ్రిల్ విజయవంతం

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం కంటి వెలుగుపై నిర్వహించిన మాక్‌డ్రిల్ కార్యక్రమం విజయ వంతంగా జరిగినట్టు డాక్టర్ శరత్ తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ కంటి వెలుగుకు సంబంధించిన డెమో పరిశీలించారు. ఐదు రకాల టేబుళ్లలో ఉండే వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో జిల్లాలో అందత్వానికి గురైన అన్ని ప్రాంతాల ప్రజలకు, వారు ఎక్కడ నివసిస్తున్న, ఏమి చేస్తున్నా, ఏ కంటి సమస్య ఉన్న వారికైనా నివారణ మార్గాలకు అత్యున్నత నాణ్యత కలిగిన వైద్యం అందించేలా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అందుబాటులోకి తేవడం లక్ష్యంగా వందరోజులు కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఉచిత కంటి పరీక్ష శిబిరం ఏర్పాటుకు గ్రామ పరిధిలోని అధికారులు మండల పరిధిలోని అధికారులు, జిల్లా పరిధిలోని అధికారులు అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం జరుగుతుందో ముందుగానే సంబంధిత గ్రామ ప్రజలకు తెలిసే విధంగా మూడ్రోజుల ముందు నుంచి టామ్ టామ్ ద్వారా తెలియజేయాలని చేయాలని సూచించారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకునే విధంగా సంబంధిత పంచాయతీ సెక్రటరీలు, ఆశా కార్యకర్తలు, ఇతర శాఖల సిబ్బంది ప్రజలను ఆ దిశగా చైతన్యం చేయాలన్నారు. ఉచితంగా మందులు కళ్లద్దాలు అవసరమైన వారికి ఇస్తారన్న విషయం తెలియజేయాలన్నారు. ప్రజలు వచ్చే ముందు ఆధార్ కార్డు రేషన్ కార్డు లేదా ఆరోగ్యశ్రీ కార్డు వెంట తీసుకుని రావాలని తెలపాలన్నారు. అనంతరం కలెక్టర్ వైద్యులకు పలు సూచనలు చేశారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరికి సమన్వయంతో విజయవంతం చేస్తామని కలెక్టర్ అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సంబంధిత 69 టీమ్లకు కంటి వెలుగు కిట్లను, ఎంవీఐతో ధ్రువీకరించిన వాహనాలను అధనపు కలెక్టర్ రాజర్షి అందజేశారు. అదనపు కలెక్టర్ రాజర్షి షా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గాయత్రి దేవి, కంటి వెలుగు ప్రోగ్రాం అధికారి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓలు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్లు, డెమో అధికారులు, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పారామెడికల్ ఆప్తమిక్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఇతర ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ అవరణం వద్ద శుక్రవారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పలువురి లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలో నిర్మించనున్న అరుంధతి కల్యాణ మండపం పరిసరాలను పరిశీలించి త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేయాలని గుత్తేదారు బాలయ్యకు ఎమ్మెల్యే సూచించారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ అనుబంధ కమిటీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలి



నవతెలంగాణ-జహీరాబాద్

జిల్లాలో వివిధ హాస్టల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, డైలీ వెజ్ కార్మికులకు గత ఆరు నెలలకు పైగా వేతనం రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని.. తక్షణమే పెండింగ్ జీతాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సంగారెడ్డిలోని సోషల్ వెల్ఫేర్ ఆఫీస్‌లో సూపరింటెండెంట్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. హాస్టల్ కార్మికుల పెండింగ్ జీతాలు నెలల తరబడి ఇవ్వని కాంట్రాక్టర్ పై, ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, అధికారులు జీతాలు చెల్లించని కాంట్రాక్టర్స్, ఏజెన్సీలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, ఎందుకు నెలనెలా జీతాలు చెల్లించడం లేదన్నారు. కేవలం 7 నుంచి రూ.8,000 జీతం ఉన్న కార్మికులకు కూడా నెలల తరబడి వేతనం ఇవ్వకుంటే ఏ రకంగా కార్మికుల జీవితం కొనసాగుతుందని అన్నారు. వెంటనే జీతాలు చెల్లించాలని.. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, చిరంజీవి, నాయకులు నర్సింహారెడ్డి, నరేష్ తదితరులు ఉన్నారు.

తెలుగు సంప్రదాయాల విశిష్ట పండుగ సంక్రాంతి

నవతెలంగాణ-రామచంద్రాపురం



భారతినగర్ డివిజన్ ఎంఐజి కాలనీ లోగల సింధు అదర్శ్ మహిళా మండలి ఆధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు ముగ్గుల పోటీలో తమ ప్రతిభను చాటుకున్నారు. గెలుపొందిన విజేతలకు కార్పొరేటర్ బహుమతులు అందించారు. తెలుగు సంప్రదాయాల పండుగ సంక్రాంతి విశిష్టతను ప్రతిబింబించేలా ఆకర్షణీయంగా ముగ్గులు వేసిన మహిళలను కార్పొరేటర్ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలుగువారి పెద్దపండుగ అయిన సంక్రాంతి యొక్క సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి మహిళ మండలి ప్రెసిడెంట్ రాణి యాదవ్, సెక్రెటరీ శ్రీదేవి, మనిమాల, జ్యోతి, ఫాతిమా, రాధ, సునీత, టీచర్ ఉమ, ఎక్స్ కౌన్సిలర్ నాగమణి, మహిళా అధ్యక్షురాలు జ్యోతి, స్వర్ణలత, లక్ష్మీ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

సర్వే అధికారుల అడ్డగింత..

- తాండావాసుల తోపులాటతో సర్వేయర్‌కు గాయాలు..

నవతెలంగాణ-పెద్దశంకరంపేట

మండల పరిధిలోని కట్టెల వెంకటాపూర్ శివారులో గల సర్వేనెంబర్ 55, 56లో మన్నె సుదర్శన్ అనే వ్యక్తి తన నాలుగు ఎకరాల 36 గుంటల భూమికి సంబంధించి బౌండరీలను చూపించాలని అధికారులను కోరాడు. దీంతో డిఐఏ శశికుమార్ పెద్దశంకరంపేట ఆర్ఐ ప్రభాకర్, సర్వేయర్ సుల్తానా బేగంతో కలిసి 55, 56 లో సర్వేనెంబర్ స్థలానికి వెళ్లారు. ఈ క్రమంలో రాఘవాణి తాండావాసులు అధికారులను అడ్డుకున్నారు. సర్వే చేయొద్దని చెబుతూ.. తోపులాటకు పాల్పడ్డారని ఆర్ఐ తెలిపారు. దీంతో సర్వేయర్ సుల్తానా బేగం యొక్క తులంనర బంగారు గొలుసు, మొబైల్ ఫోన్.. ఈ దాడిలో పోయాయన్నారు. అంతేకాకుండా ఆమెకు గాయాలు కూడా అయ్యాయన్నారు. అలాగే ఆందోళనకారులు ప్రైవేటు ఆపరేటర్ కారు అద్దాలు కూడా పగులగొట్టారని ఆర్ఐ వివరించారు. ఈ విషయం తెలుసుకున్న అల్లాదుర్గం సిఐ జార్జ్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని శాంతింపజేసే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ.. తాము గత 50 ఏండ్లుగా అక్కడే వ్యవసాయం చేస్తూ జీవనోపాధి కొనసాగిస్తున్నామని.. తమ పట్టా భూములను ఎవరు లాక్కోవద్దని ఆవేదన వ్యక్తం చేశారు. చివరికీ అల్లాదుర్గం సిఐ జార్జ్ మరియు పేట ఏఎస్ఐ అశోక్ పోలీసులు తాండవాసులందరికీ నచ్చచెప్పి శాంతింప చేశారు. ఏదైనా ఉంటే కోర్టుకు వెళ్లాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమస్యను పరిష్కరించుకోవాలని తాండావాసులకు సూచించారు. కాగా అధికారుల ఫిర్యాదుతో 34 మంది తండావాసులకు పైన, మరో ఇతరులపైన కూడా కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ అశోక్ తెలిపారు.





ఐడిఎస్ఎన్‌టీ లబ్ధిదారులకు న్యాయం చేయాలి



నవతెలంగాణ-జహీరాబాద్

ఐడిఎస్ఎంటి లబ్దిదారులకు ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని టీపీసీసీ నాయకులు వై నరోత్తం డిమాండ్ చేశారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. జహీరాబాద్ పట్టణంలో ఐడిఎస్ఎంటి పథకం ద్వారా సర్వే నెం 153,156, 157, 158, 160, 161లో మొత్తం 109.11 ఎకరాలలో 1296 ప్లాట్లను అర్హులైన వారికి రిజర్వేషన్ల అమలు పరుస్తు కేటాయించడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. అయితే నాడు కొందరు ప్రజాప్రతినిధులు, అధికారులు కుమ్మక్కై రిజర్వేషన్లు సక్రమంగా పాటించకుండా.. ఒక్కొక్కరి పేరుమీద 4నుంచి 5 ప్లాట్లు కేటాయించారన్నారు. దీంతో ప్లాట్ల కేటాయింపులో అక్రమాలు జరిగాయాని గతంలోనే కొందరు కోర్టును ఆశ్రయించారన్నారు. అయితే 15ఏండ్ల కాలంపాటు సుదీర్ఘంగా వాదనలు విన్న అనంతరం... అక్రమంగా 4,5 ప్లాట్లు పొందిన వారి ప్లాటను రద్దు చేయాలని కోర్టు తీర్పునిచ్చిందన్నారు. కానీ పురపాలక అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అధికార పార్టీ నాయకులు, అధికారుల అండదండలతో కొందరు యథేచ్ఛగా ఇండ్ల నిర్మాణాలు చేసుకొంటున్నారన్నారు. అసలైన లబ్దిదారులు మాత్రం నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేండ్లుగా పురపాలక ఎన్నికలు జరపడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి రిజిస్ట్రేషన్‌లు జరిగేలా చర్యలు తీసుకుని.. నిర్మాణాలకు అనుమతులు ఇస్తూ నిజమైన లబ్దిదారులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీనియర్ నాయకులు సయ్యద్ మసూద్ హుస్సేన్, యం.డి.యూసుఫ్, శెట్టి, రాజు, బాల చందర్, మహ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

పండుగ సందర్భంగా పతంగుల పంపిణీ

నవతెలంగాణ-సిద్దిపేట

వాసవి క్లబ్, వనితా క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పురస్క రించుకొని అన్నపూర్ణేశ్వరి దేవాలయం సమీపములో చిన్న పిల్లలకు పతంగులు పంపిణీ చేశామని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ గంప కృష్ణ మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా నాయకులు వేణు కుమార్, అధ్యక్షులు చింత రాజేంద్ర ప్రసాద్, తోడుపునూరి కృష్ణ వేణి, చకిలం రవి, బూరుగు వేణుగోపాల్, తిమ్మిశెట్టి విజయలక్ష్మి అయిత శంకర్, అల్లాడి వెంకన్న, భాస్కర్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.





హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ సంస్థ ద్వారా రైతులకు రుణాలు

నవతెలంగాణ-గుమ్మడిదల



గుమ్మడిదల రైతు సంఘం వద్ద శుక్రవారం ఏర్పాటుచేసిన హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ సంస్థకు 10 లీటర్ల పై పాలు పోసేవారికి పాడి గేదె రైతులకు సుమారు లక్ష యాభై వేల రుణాలు ఇవ్వనున్నామని హెరిటేజ్ ఫుడ్ ప్రతినిధి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పాడి గేదె రైతులతో మాట్లాడుతూ.. పాడి గేదెలను పెంచుకుని ఆర్థికాభివృద్ధి సాధించాల న్నారు. హెరిటేజ్ ఫుడ్ సంస్థ నుండి పాడి గేదెలకు ఉచిత వైద్యం శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. గుమ్మడిదల ప్లాంట్ మేనేజర్ నాగరాజు, వీరారెడ్డి, వెంకటరెడ్డి, బలరాంరెడ్డి, కావలి నందు, పడమటి జనార్దన్ రెడ్డి, బుచ్చ గారి బాల్ రెడ్డి, పాల తిరుపతయ్య,రాయి వెంకట్ రెడ్డి, హెరిటేజ్ ఫుడ్స్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో సంక్రాంతి సంబురాలు

నవతెలంగాణ-జోగిపేట



పట్టణంలోని నెహ్రూ స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం సంక్రాంతి సంబురాలను పురస్కరించుకొని ఎన్ఎస్-ఎస్ విభాగాలు, మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను విద్యార్థినీలకు, గాలిపటాలని ఎగరవేసే పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. పి. అడవి రాజు మాట్లాడుతూ మన యొక్క సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ, కాపాడుతూ ముందు తరాలకి అందించాలని ఆకాంక్షించారు. అనంతరం పోటీలలో గెలుపొం దిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. లలిత, మహిళా సాధికారిక విభాగం కోఆర్డినేటర్ ఎ.అనసూయ, అకాడమిక్ కోఆర్డినేటర్ గోపాల్, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. అందోల్ మండలంలోని ఆయా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ-జోగిపేట

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ మెల్విన్ జోన్స్ జన్మదినం సందర్భంగా శుక్రవారం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ముందుకు వెళ్తున్నదన్నారు. లయన్స్ సభ్యులు సేవా మార్గాన్ని ఎంచుకొని తనకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. లయన్స్ క్లబ్ జిల్లా డయాబెటిస్ కార్యదర్శి డాక్టర్ కే. అనంతరెడ్డి, జోన్ చైర్మన్ ఆకుల రాంబాబు, పట్టణ అధ్యక్షులు రామకృష్ణ, కోశాధికారి రాజు, సభ్యులు ప్రదీప్ గౌడ్, రవి శేఖర్ రెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



సంక్రాంతి కానుకగా చీరల పంపిణీ

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలో 14వ వార్డు వినాయక నగర్ కాలనీ వాసులకు సంక్రాంతి కానుకగా ప్రముఖ సంఘ సేవకుడు, సామాజికవేత్త, మానవతావాది, బీజేపీ నాయకుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనకు సంక్రాంతికి సొంత అన్నలా, తమ్ముడిలా చీరలు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. తనకు కుల, మతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా 450 మంది అక్కా చెల్లెల్లు కు పంపిణీ చేశామన్నారు. సొంతచెల్లి అక్క కంటే ఎక్కువ చూసుకుంటున్నావని కొంత మంది పెద్దలు చెప్పడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులుగా భావిస్తున్నారు. తమ సేవలు ఎల్లప్పుడూ కొనసాగుతాయని వారికి సేవలు అందించడం అదృష్టం కూడా భావిస్తానని అన్నారు.



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

నవతెలంగాణ-జహీరాబాద్

విద్యార్థులు ఆట పాటలతో పాటు విద్యను కూడా బాగా అభ్యసించి ఉన్నత శిఖరాలను అవరోధించాలని ప్రిన్సిపల్ భాను ప్రసాద్ కృష్ణమాచార్యులు అన్నారు. శుక్రవారం సంక్రాంతి పండగ సంద్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఎదురుకుంటున్న సమస్యల పై పోరాటాలు చేయడమే కాదు విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీయాలని జాగృతి డిగ్రీ కళాశాల, స్రవంతి జూనియర్ కళాశాలలో ముగ్గుల పోటి నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగిందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలన్నారు. ప్రజలు సంక్రాంతి పండగ మంచిగా నిర్వహించుకుని.. సంతోషాలతో ఉండాలన్నారు. జహీరాబాద్ ఏరియా కార్యదర్శి రాజేష్, ఉపాధ్యక్షులు మల్లేష్, నాయకులు చంద్ర వర్ధన్, రాఘవేంద్ర, వెంకట్, ఉపాధ్యాయులు అఫ్సల్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



రోడ్డు వేయాలని రాస్తారోకో

నవతెలంగాణ-కంగ్టి

చౌరస్తా నుంచి పటేల్ పెట్రోల్ పంపువరకు బీటిరోడ్డు వేయాలని శుక్రవారం శుభాశ్ చంద్రభోస్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు కాశె రాజు, శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉప ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలన్నారు. రోడ్డు పనులు చేపట్టకుండా కాంట్రాక్టర్, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. నిత్యం ఈ రోడ్డు రద్దీగా ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎమ్మెల్యే చొరవ తీసుకుని రోడ్డును త్వరగా నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ధర్నా చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బాబుల్గాం ఎంపీటీసీ విఠల్ రెడ్డి, నాయకులు తొంటవి శ్వనాథ్, లక్ష్మన్, వైద్యనాథ్ పాటిల్, పండరి తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి పనులపై సమీక్షా సమావేశం

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లతో ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని గ్రామ పంచాయతీల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ కూలీల జాబ్ కార్డుకు ఆధార్ అనుసంధానం త్వరగా పూర్తిచేయాలన్నారు. నర్సరీ, మొక్కల పెంపకంలో విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. కాగా ఎంపీడీఓను మండల ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షుడు మామిడిగి జగన్నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సమీక్షా సమావేశంలో ఏపీఓ రంగారావు, ఈసీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

గ్రామీణ రైతులు..
చిరుధాన్యాల శాస్త్రవేత్తలు

- చిరుధాన్యాల వైపు చూస్తున్న ప్రపంచం
- 2023ను చిరుధ్యానాల సంవత్సరంగా యూఎన్ఓ ప్రకటించడమే ఇందుకు నిదర్శనం
- నేడే జాంగార్బొలి తాండాలో డీడీఎస్ 23వ పాతపంటల జాతర ప్రారంభం
- డీడీఎస్ డైరెక్టర్ పివి.సతీష్



నవతెలంగాణ జహీరాబాద్

గ్రామీణ రైతులే చిరుధాన్యాల శాస్త్రవేత్తలని మరోమరు రుజువైందని డీడీఎస్ డైరెక్టర్ పివి సతీష్ అన్నారు. శుక్రవారం స్థానిక డీడీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రపంచం చిరుధాన్యాల వైపు చూస్తోందన్నారు. చిరుధాన్యాల సంవత్సరంగా యూఎన్ఓ ప్రకటించడమే ఇందుకు నిదర్శనమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనికి మద్దతు తెలుపుతూ రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ(డీడీఎస్) 23వ పాత పంటల జాతర శనివారం ప్రారంభం కానున్నట్లు ఆయన తెలిపారు. ఈ సంవత్సరాన్ని చిరుధాన్య సంవత్సరంగా ప్రకటించడం గర్వించదగిన విషయమన్నారు.

జీవవైవిధ్య తత్వశాస్త్రం, సంస్కృతిని ప్రజలకు అందిం చడంలో భాగంగా భారతదేశంలో డీడీఎస్ పాత పంటల పండగ చేసుకుంటుందన్నారు. ఈ పండగ నిర్విరామంగా 23ఏండ్లుగా జరుపుకోవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. విద్యావేత్తలు, మేధావులను విడివి డిగా కాకుండా అంద రినీ ఒకే వేదికపైకి చేర్చడం జాతర మరో ప్రత్యేకతగా ఆయన చెప్పా రు. ఈ ప్రయత్నం ద్వారా సరికొత్త రైతు జ్ఞానాన్ని, శాస్త్రీయ పరిజ్ఞానాన్ని తాము రూపొందించా మన్నారు. ఇవన్నీ ఏ సంస్థలోనూ సాధించలేదని స్పష్టం చేశారు. అన్నింటికంటే మించి జీవవైవిధ్యాన్ని విశ్వవి ద్యా లయాల్లో, ప్రయోగశాల లకు పరిమితం చేయ కుండా రైతుల వేదికపై వారి పొలాల్లో, ఇళ్లలో చర్చించే వాతావ రణాన్ని పండగ ద్వారా తాము సృష్టించామన్నారు.

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని చేపట్టనున్న పండుగను, కానుకలు అందజేసే పాత పంటల పండుగను (జీవవైవిధ్య ఉత్సవం) నేటి(శనివారం) నుంచి మొగుడం పల్లి మండలం జాంగార్బొలి తండాలో ప్రారంభించనున్నట్టు డైరెక్టర్ చెప్పారు. పాత పంటల ఈ మేళాకు హైదరాబాద్‌లోని ఐఐఎంఆర్. ప్రిన్సిపల్ సైంటిస్ట్ పి. సంజనా రెడ్డి, హైదరాబాద్ అపోలో హాస్పిటల్ ఇంటర్నల్ మెడిసిన్, జన రల్ ఫిజీషియన్ వై డి. డాక్టర్ రాజీబ్ పాల్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన నున్నట్లు చెప్పారు. జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన విత్తనాలతో అలంకరించిన ఎడ్ల బండ్లు ఊరేగింపు కార్యక్రమం కూడా యధావిధిగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జాతర నాయకులు చుక్కమ్మ వినయ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

జాతరలో నూతన ఒరవడి...

కోవిడ్ కారణంగా జాతర నామమాత్రంగా జరిగిన విష యం విధితమే. ఈ సంవత్సరం జాతరలో యువ తరానికి ఆకర్షించే విధంగా అన్ని విధాల పుస్తక రచనతో పాటు బండ్ల ను అలంకరించి వాటిలో విత్తనాలను ఏర్పాటు చేసి ప్రతి విత్తనం యొక్క విలువను పౌష్టికతను తెలియజేసే విధంగా పుస్తకాలను ముదిరించి జాతరలో అట్టే పుస్తకాలను పంపిణీ చేసి యువతకు చిరుధాన్యాల పట్ల అవగాహన కల్పించడం తోపాటు వాటి యొక్క ప్రాధాన్యతను తెలియజేసేందుకు డిడిఎస్ జాతర బృందం నూతన ఒరవడిని సృష్టించింది. ఒక్కొక్క విత్తనంలో ఉన్నటువంటి పౌష్టిక విలు వలను తెలి యజేసే విధంగా పాట లను రచించి వాటిని నాటక రూపం లో కూడా వివరించేందుకు మహిళలు సిద్ధమయ్యారు.

గ్రామీణ మహిళలే చిరుధాన్యాల శాస్త్రవేత్తలు..

ఈ జాతర నందు దేశ విదేశాలకు చెందిన చిరుధాన్యాలపై అధ్యయనం చేస్తున్న విద్యార్థులు పాల్గొని గ్రామీణ మహిళలు చిరుధాన్యాలను ఏ విధంగా రక్షించుకుంటారు. వాటిని నిలువ చేసే పద్ధతి సేకరించే పద్ధతి ఏ కాలంలో ఏ పంటను నాటాలి అన్న అంశాలపై వృద్ధులు యువతులు మహిళా రైతులు విద్యార్థులకు వివరించడమే జాతర యొక్క లక్ష్యం. యువతరను ఆకర్షించే విధంగా పాత పంటల జాతర బండ్లను వివిధ రంగులతో, బట్టలతో అలంకరించారు. అలంకరణలో కూడా మహిళలే ప్రాధాన్యత వహించడం చర్చించదగ్గ విషయం.





గీతమ్‌లో జీపాట్‌కు మార్గదర్శనం

నవతెలంగాణ-పటాన్‌చెరు



గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ సహకారంతో గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ (జీసీజీసీ) ఈనెల 27న సెమినార్ హాలులో 'గ్రాడ్యుయేట్ ఫార్మసీ ఆప్టిట్యూడ్ టెస్ట్ '(జీపాట్)లో ఉత్తీర్ణత సాధించడంపై మార్గదర్శనం చేయనున్నారు. జీసీజీసీ కెరీర్ ఫుల్‌ఫిల్మెంట్ అధికారి డాక్టర్ రమాకాంత్ బాల్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడి ంచారు. హైదరాబాద్‌లోని మాస్టర్ ఫార్మా సొల్యూషన్స్ (రీసెర్చ్ సైంటిస్ట్) మేనేజింగ్ డైరెక్టర్, నెప్టర్లో అఖిల భారత 28 వ ర్యాంకు సాధించిన డాక్టర్ దినేష్ నీరడి ముఖ్య వక్తగా పాల్గొంటారని ఆయన తెలిపారు. గీతం పూర్వ విద్యా ర్థులు- నచికేత పాలిట్ (జీపాట్లో అఖిల భారత 2519 ర్యాంకర్), పూజకుమారి (జీపాట్లో అఖిల భారత 2506 ర్యాంకర్)లు కూడా వర్ధమాన ఫార్మసిస్టులకు మార్గదర్శనం చేస్తారని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు క్యూఆర్ కోడ్ను స్కాన్ చేయడం ద్వారా ముందస్తుగా పేర్లు నమోదు చేసుకోవాలని, ఇతర వివరాల కోసం 08455-221313ని సంప్రదించాలని సూచించారు.

పెండింగ్‌లో ఉన్న కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలోని మచ్నూర్, ఝరాసంగం, కుప్ప నగర్, జునేగావ్ గ్రామాలకు చెందిన 5 మంది లబ్దిదారులకు మూడేండ్ల క్రితం మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఎమ్మెల్యే మాణిక్ రావు పంపిణీ చేశారు. మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, టౌన్ అధ్యక్షులు ఎజాస్ బాబా పాల్గొన్నారు.

ఆరు నెలల్లో రెండు కల్యాణ లక్ష్మి చెక్కులు..

మండలంలోని మేదపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి విజయలక్ష్మికి ఇద్దరు కూతురులే ఉన్నారు. ఈ నేపథ్యంలో రెక్కాడితే గాని డొక్కా ఆడని పరిస్థితి వారిది. అలాంటి సమయంలో పెళ్లీడుకు వచ్చిన తన ఇద్దరూ కూతురుల పెళ్లిళ్ల ఎన్నో కష్టాలు పడి ఆరునెలల వ్యవధిలోనే తన ఇద్దరి కూతురుల పెళ్లిలు చేసింది. ఈ సందర్భంగా రెండు కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, గ్రామ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ చేతులమీదుగా చెక్కును అందుకున్న ఆమె ఎంతో సంతోషం వ్యక్తం చేసింది. కష్ట సమయంలో ఇంతటి సహాయం అందించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి , గ్రామ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ చేసిన కృషికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-రామచంద్రాపురం

తెల్లాపూర్ మున్సిపాల్టీ పరిధిలోని కొల్లూరులో గల లక్ష్మీపురం ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు సర్వే నంబర్‌లు 172 నుంచి 190 వరకు సుమారు 150 ఎకరాల్లో 40 ఏళ్ల క్రితం 1500 ప్లాట్లు కొనుగోలు చేశారు. అనంతరం ఈ ప్రాంతంలో రేట్లు ఆకాశాన్ని అందడంతో కొందరు అక్రమార్కులు ఈ భూమిపై కన్నేశారు. అప్పటి నుండి వివిధ రకాలుగా ప్లాట్ ఓనర్స్ ను ఇబ్బందులు పెడుతూ బడా బాబులు ఆ భూమిని ఎలాగైనా చేజిక్కించుకోవాలని వివిధ ప్రయాసలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సత్తయ్య, నరసింహ మూర్తి, సుబ్రహ్మణ్యం, మల్లేష్ ,రామ్మోహన్రావు తదితరులు మాట్లాడుతూ.. తమ స్థలాల చుట్టూ ఏర్పాటు చేసుకున్న ప్రహరిని కొందరు గుర్తు తెలియని దుండగులు సుమారు 70 మంది అక్రమంగా అక్కడ ఉన్న వారిని బెదిరించి రేకులను తొలగించారన్నారు. పైసా పైసా కూడగట్టి ఎన్నో ఏండ్ల క్రితం కొన్నటువంటి తమ ప్లాట్లను చాలామంది ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. న్యాయబద్ధంగా తమకు చెందాల్సిన ప్లాట్లను ఇతరులు కాజేయాలని చూస్తే తాము న్యాయబద్ధంగా ప్లాట్లు దక్కేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ప్రహరీ రేకులను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ప్రభుత్వ అధికారులు నాయకులు ఇప్పటికైనా తమ మీద దయ ఉంచి తమ ప్లాటు తమకు దక్కేలా చూడాలని వారు వాపోయారు.

కంగ్టి ఎస్సీ కాలనీ రోడ్లకు మరమ్మత్తులు చేయాలి

అదనపు కలెక్టర్ వీరారెడ్డికి వినతి

నవతెలంగాణ-సంగారెడ్డి



కంగ్టి ఎస్సీ కాలనీ రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేయాలని.. దుమ్ము ధూళి నుంచి ప్రజలను కాపాడాలని కేవీపీఎస్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ మాట్లాడుతూ.. కంగ్టి గ్రామం సుభాష్ చంద్రబోస్ స్టాచ్యూ నుంచి పిట్లం వైపునకు వెళ్లే రోడ్డు (ఎస్సీ కాలనీ మిదుగా) సీసీరోడ్డు వేయాలని, బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోడ్డు మీద వాహనాలు పోతుంటే వాటి వెంట లేస్తున్న దుమ్ము, ధూళి నుంచి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరారు. అనేకమందికి డస్ట్ ఎలర్జీ, టీబి వంటి అనారోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. పెద్దపెద్ద వాహనాలు వెళ్ళేటప్పుడు దుమ్ము ధూళి ఇండ్లలోకి వస్తుందని.. తినే ప్లేట్లలో దుమ్ము ధూళి పడుతుందన్నారు. కాబట్టి వెంటనే డాంబర్ రోడ్డు నిర్మించాలని, బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని కోరారు. దళిత కాలనీ ప్రజలను అనారోగ్య బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనికి అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించి.. ఈ సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామన్నారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్, కంగ్టి మండల కార్యదర్శి దాస్, గ్రామ నాయకులు సంజు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ



నవతెలంగాణ-సంగారెడ్డి

మోడీ ప్రభుత్వం చేపడుతున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఏప్రిల్ 5న చేపట్టనున్న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్ పిలుపునిచ్చారు. శుక్రవారం సంగారెడ్డిలోని కేవలం కిషన్ భవన్లో సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన కార్మిక వర్గం పై ఇష్టారీతినా దాడి చేస్తున్నదన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించి కార్మిక వర్గానికి తీరనీ అన్యాయం చేసిందన్నారు. నాలుగు లేబర్ కార్డులను వెంటనే రద్దు చేయాలని కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలని.. కేంద్రంలోని మోడీ విధానాల వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమానికి వేలాదిమందిగా కార్మిక వర్గం తరలి రావాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.మల్లేష్ జి. సాయిలు నాయకులు రాజయ్య పాండురంగారెడ్డి, మాధవి, యాదగిరి, నరసింహరెడ్డి, ప్రవీణ్, మహిపాల్, నాగేశ్వరరావు, విద్యాసాగర్, చిరంజీవి, అనంతరావు, శశికళ, జిల్లా కమిటీ సభ్యులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

మైలాన్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

మైలాన్ పరిశ్రమ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం డిప్యూటీ కమిషన్ ఆఫ్ లేబర్ (డీసీఎల్) రవీందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే. రాజయ్య మాట్లాడుతూ.. కాజీపల్లిలోని మైలాన్ పరిశ్రమలో ప్రమాదం జరిగి ముగ్గురు కార్మికులు మృతి చెందారని.. వారి మరణాలకు యజమాన్యమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. విశాలమైన గది, వెలుతురు లేని గది వల్ల ఈ ప్రమాదం జరిగిందన్నారు. ప్రమాదం జరిగి ముగ్గురు ప్రాణాలు పోయినా.. ఒక రోజు కూడా పరిశ్రమ సెలవు ప్రకటించలేక పోయిందని అన్నారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ నాయకులు శ్రీధర్ రావు, పిఎల్ గౌడ్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు







నవతెలంగాణ-సదాశివపేట

సంక్రాంతి సందర్భంగా సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సాంస్కృతిక కమిటీ తరపున ముగ్గుల పోటీ నిర్వహించారు. ఇందులో ప్రథమ విజేతగా బీఎస్సీ, బీజెడ్‌సీ మొదటి సంవత్సరానికి చెందిన బి శ్రీకాంత్ ,ద్వితీయ విజేతగా బిజడ్సి ప్రథమ సంవత్సరానికి చెందిన ఎం జయ, తృతీయ విజేతగా బిఏ ప్రథమ సంవత్సరానికి చెందిన ఎం లావణ్య ఎంపికయ్యారు. ఈ ముగ్గుల పోటీకి న్యాయ నిర్ణేతలుగా కళాశాల అధ్యాపకులుశ్రీ వినాయక కుమార్, డాక్టర్ ఎస్ బేబీ రమణి, శ్రీమతి సావిద్య వ్యవహరించారు.

గుమ్మడిదల : మండలంలోని బొంతపల్లి పంచాయతీ పరిధిలోని మహిళలకు సంక్రాంతి పండుగను పురస్క రించుకొని శుక్రవారం సర్పంచ్ ఆలేటి నవీన శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎంపీపీ సద్ది ప్రవీణ విజయ భాస్కర్ రెడ్డి హాజరై మాట్లాడారు. కొన్నేండ్లుగా ఆనవాయితీగా వస్తున్న ఈ ముగ్గుల పోటీలనుసర్పంచ్ పాల కవర్గం ఆధ్వర్యంలో నిర్వహించినందుకు వారిని అభినం దిం చారు. విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులను అందజేస్తూ పోటీల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి బహుమతులు అందజేశారు. ఎంపీటీసీ సురభి నాగేందర్ గౌడ్, ఉపసర్పంచ్ ఆలేటి సంజీవరెడ్డి, వార్డు సభ్యులు మల్లేష్, వినోద్‌గౌడ్, శ్రీచూర్ణం లక్ష్మీ చక్రపాణి, నాయకులు భద్రప్ప, లక్ష్మీనారా య ణ, బిక్షపతిరెడ్డి, శ్రీనివాస్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఐడిఏబొల్లారం : బొల్లారం మున్సిపల్ పరిధిలోని పోచమ్మ బస్తీలో బీజేపీ మహిళ మోర్చా అధ్యక్షురాలు డి.స్రవంతి రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పటాన్ చేరు మాజీ జెడ్పీటీసీ, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడిల శ్రీకాంత్ గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన మహిళలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన గడిల శ్రీకాంత్ గౌడ్ మహిళలకు బహుమతులు అందచేశారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు, అమీన్‌పూర్ కౌన్సిలర్ మాధురి ఆనంద్, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు గడ్డ పుణ్యవతి,కార్యదర్శి మీనాక్షి, జిల్లా మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు మేఘనా రెడ్డి, మహిళా నాయకురాలు శారదమ్మ, కిషోర్ వికాస్ సంఘ్ సరిత రెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి,ఆర్గనైజర్ రోహిత్ సింగ్, పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మణ్ స్వామి, సమ్మయ్య, ఎండి అల్తాఫ్ ఖాన్, కృష్ణ అగర్వాల్, తదితరులు పాల్గొన్నారు.




కంటి వెలుగును సమిష్టిగా విజయవంతం చేయాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్

ఈనెల 18న ప్రారంభం కానున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సమిష్టి కృషి చేసి.. విజయవంతం చేయాలని ఎంపీడీఓ వెంకటర్డె అన్నారు. కంటి వెలుగు స్పెషల్ ఆఫీసర్ శ్రీదేవి, వెంకటరమణ మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొదటగా ముంగి, న్యాల్‌కల్, మిర్జాపూర్ (బి), హుసెల్లి, చాల్కి, శంసొలాపూర్ గ్రామాల్లో మొదటగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. ఆసుపత్రి వైద్యులు రూపేష్ చక్రవర్తి, వివిధ గ్రామాల సర్పంచులు అనిత, నిర్మలరెడ్డి, సుధారాణి, ప్రజా ప్రతినిధులు ముంగి శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఈశ్వర్, శేఖర్‌రెడ్డి, పంచాయతీ సెక్రటరీలు గాయత్రి, గోపికృష్ణ, అంగన్వాడీ, ఆశా వర్కర్లు ఉన్నారు.

నవతెలంగాణ 3
మెదక్
శనివారం 14 జనవరి 2023



లీడ్ చాంఫియన్‌షిప్ కోడింగ్ చాంప్ విజేతలుగా హ్యారీ, గౌతమ్‌లు



నవతెలంగాణ-సంగారెడ్డి

భారతదేశపు అతిపెద్ద స్కూల్ ఎడ్‌టెక్ కంపెనీ లీడ్, తమ లీడ్ చాంఫియన్‌షిప్ 2022 విజేతలను వెల్లడించింది. సీనియర్ కోడింగ్ ఛాంపియన్ విభాగంలో సెయింట్ ఆంథోనీస్ హై స్కూల్ విద్యానగర్ సంగారెడ్డి చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థులు ఎం.హ్యారీ, జి గౌతమ్‌లు లెర్న్ సోషల్ అండ్ లీవ్ సోషల్ అనే పేరుతో యాప్ డెవలప్మెంట్‌లో ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా సెంట్ ఆంథోనీస్ పాఠశాల చైర్మన్ అంథోనీ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులతో పోటీపడి విజయం సాధించడం సాధారణ అంశమేమీ కాదన్నారు. అయినప్పటికీ ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పాల్గొని విజయం సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆయన అభినందనలు తెలియజేశారు. విజేతలైన హ్యారీ, గౌతమ్‌లకు లీడ్ చాంఫియన్‌షిప్ లీడ్ కో-ఫౌండర్, సీఈఓ సుమీత్ మెహతా బహుమతులను, అవార్డును అందజేశారు.



చికెన్ ధరలు (కే.జీ)

ఫాంరేటు	- రూ.117
రిటైల్	- రూ. 139
విత్‌స్కిన్	- రూ. 202
స్కిన్‌లెస్	- రూ. 229

అనారోగ్యంతో నిరుపేద వృద్ధురాలు మృతి



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో ఓ నిరుపేద వృద్ధురాలు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. నార్లాపూర్ గ్రామానికి చెందిన బత్తుల లచ్చవ్వ (65) దాదాపు 20 రోజుల నుండి అనారోగ్యానికి గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు, ఆమెకు ఇద్దరు కొడుకులు నలుగురు కూతుర్లు ఉన్నారు. బత్తుల లచ్చవ్వ కుటుంబ సభ్యులను మాల మహానాడు రాష్ట్ర కోఆర్డినేటర్ ర్యాకం శ్రీరాములు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బత్తుల లచ్చవ్వ కుటుంబాన్ని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల గౌరవ అధ్యక్షులుబత్తుల రాజయ్య, మండల ఉపాధ్యక్షుడు బత్తుల జగన్, కమతం రవి, ర్యాకం దాసు, కమతం స్వామి, వడ్డే కిష్టయ్య, జీడిపల్లి లింగం, కమతం కొండయ్య ,తోటమీద చెంద్రం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

పారిశుద్ధ కార్మికులకు సబ్బులు అందజేత



నవతెలంగాణ-చేగుంట

పట్టణాన్ని తడి, పొడి చెత్త లేని పట్టణంగా తీర్చిదిద్దామని, మరింత అభివృద్ధి చేస్తానని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్ అన్నారు. చేగుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం పారిశుద్ధ కార్మికులకు వ్యక్తిగత శుభ్రత కోసం సబ్బులు, సరుపులు, కొబ్బరి నూనెలు పంచాయతీ కార్యదర్శి రాణితో కలిసి అందజేశారు. అనంతరం పదిమంది లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు సర్టిఫికెట్లు , మోటేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేగుంటలో సీసీ రోడ్లు, మురికి కాలువలు, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది లింగం, పారిశుద్ధ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

వెల్లి విరిసిన రంగవల్లి

- ముందే ముగ్గులతో వెల్లివిరిసిన వాకిళ్లు
- పల్లెల్లో పండగ శోభ



నవతెలంగాణ-టేక్మాల్

టేక్మాల్ పట్టణంలో ముందే సంక్రాంత్రి పండుగ వెల్లి విరిసిందా అన్నట్లు వాకిళ్లలో ముగ్గులు విరబూసినాయి. ముగ్గుల పోటీలకు జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ వేదిక అయింది. ఈ వేడుకను టేక్మాల్ సర్పంచ్ భాస్కర్ ప్రారంభించారు. ముగ్గులను తిలకించడానికి విచ్చేసిన ఎంపీపీ చింత రవి సప్న, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్పలు హాజరయ్యారు. ఆకర్షణీయంగా వేసిన ముగ్గులకు ప్రథమ ద్వితీయ బహుమతులను అందజేసిన అనంతరం ఆమె మాట్లాడారు. సంస్కృతి సాంప్రదాయాలకు పుట్టినిల్లు అని, పల్లెటూర్లలో పండగ వాతావరణం కల్పించడం కోసం తనవంతు కృషి చేస్తున్నానని ఆమె అన్నారు. పాడిపంటలు బాగా పండాలని, రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. పోటీల్లో పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

పీఏసీఎస్ గోడౌన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

మండల పరిధిలోని జంగారాయి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నిర్మించిన ధాన్యం నిల్వ గోడౌన్‌ను మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన గోడౌన్‌లో 250 టన్నుల ధాన్యం నిల్వ చేయబడుతుందని అన్నారు. అనంతరం వ్యవసాయదారులకు ఎరువు బస్తాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మి గోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ పట్లోరి మాధవి రాజు, స్థానిక సర్పంచ్ బందెల జ్యోతి ప్రభాకర్. పీఏసీఎస్ చైర్మన్‌లు శ్రీనివాస్ రెడ్డి, అంజిరెడ్డి, వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్. సీఈవో బాలకృష్ణయ్య, డైరెక్టర్లు. సిబ్బంది పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- టీఆర్ఎస్ నాయకులు పంజా బిక్షపతి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఆర్ఎస్ పార్టీ నాయకులు పంజా బిక్షపతి కోరారు. మనోహరాబాద్ మండలం దండుపల్లి గ్రామపంచాయతీలో ఈ నెల 18న కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించనున్నారు దాంతో నాయకులు బిక్షపతి స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో కార్యక్రమ ఏర్పాటుకు సన్నాహాలు చేపట్టారు. ప్రతి ఒక్కరికి కంటి సమస్యలు లేకుండా ఉండాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. అంధత్వ నివారణకు కంటి వెలుగు కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు

కంటి వెలుగును విజయవంతం చేయాలి

- మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్



నవతెలంగాణ-నర్సాపూర్

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ అన్నారు. శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమంపై ఆరోగ్యశాఖ మెప్మా పురపాలక సిబ్బందితో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ మాట్లాడుతూ ఈ కంటి వెలుగు కార్యక్రమం జనవరి 30 నుంచి మే 9 వ తేదీ వరకు ఉంటుందన్నారు. ఇందులో మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డుల్లో కంటి వెలుగు సదస్సులు నిర్వహించి కంటిచూపు సమస్యతో బాధపడుతున్న వారికి కంటి పరీక్షలు చేయించాలన్నారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్ కౌన్సిలర్లు ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

కంటి వెలుగుపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-చిన్నశంకరంపేట.

మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం ఎంపీడీవో గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో జెడ్పీటీసీ పట్లోరి మాధవి, ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మి కంటి పరీక్ష శిబిరం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో వైద్యాధికారుల సమక్షంలో కంటి పరీక్ష శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు, అందులో వయసు మళ్లిన వారు ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకునే విధంగా అధికారులు, నాయకులు చొరవ తీసుకోవాలన్నారు. దూరపు చూపు, దగ్గర చూపు పరీక్షలు చేయబడుతుందని కంటిలో లోపాలు ఉన్నట్లయితే కంటి అద్దాలు ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజేశ్వరరావు, వైద్యాధికారి సాయి సింధు, ఎంపీఓ గిరిధర్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

- రెండో విడత కంటి వెలుగు

నవతెలంగాణ-మెదక్ రూరల్

రెండో విడత కంటి వెలుగు కార్యక్ర ఈ నెల 18 నుండి

రెండవ విడత కంటి వెలుగు విజయవంతం చేసేలా అధికారురులు ప్రణాళికలు రూపొందించుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మండల ప్రత్యేకాధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కంటి వెలుగు నిర్వహణ ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి 31 తేది వరకు ప్రతి మండలంలో 5 నుంచి 6 శిబిరాలు ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ శిబిరాల నిర్వహణపై ముందస్తుగా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. శిబిరాల నిర్వహణ బాధ్యత మండల వైద్యాధికారులదేనని ప్రధానంగా పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ వంటి భవనాలలో ఈ శిబిరాలు ఏర్పాటు చేయనున్నామన్నారు. ప్రజలు కూర్చోడానికి కావలసిన ఫర్నీచర్, షామియానా , విద్యుత్, మంచినీరు, శౌచాలయాలు, వెహికల్స్ పార్కింగ్ వంటి కనీస సౌకర్యాలు ఉన్నాయా పరిశీలించి తగు ఏర్పాట్లు ముందస్తుగానే చేసుకోవాలని సూచించారు. ఆశావర్కర్లు, ఏ.యెన్.ఎం.లు, స్వయం సహాయక సభ్యులు ప్రజలకు అవగాహన కలిగించి కంటి పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఒకరోజు ముందుగా టోకెన్లు ఇవ్వాలని, శిబిరానికి వచ్చే టప్పుడు తప్పనిసరిగా ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తీసుకురావాలని తెలపాలని సూచించారు. ప్రిస్క్రిప్షన్ రాసిన వారికి పక్షం రోజులలో కంటి అద్దాలు అందజేస్తామని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సరిగ్గా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. సర్జరీ అవసరమైన వారికి రెఫర్ చేయాలని సూచించారు. ఈ నెల 18 న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో శిబిరాలను ప్రారంభించి వారి చేతుల మీదుగా రీడింగ్ అద్దాలు అందించేలా చూడాలన్నారు. రోజు వారి సమాచారాన్ని వాట్సాప్ గ్రూప్‌లో పోస్ట్ చేయాలని , ఏమైనా ఇబ్బందులుంటే జిల్లా వైద్యాధికారి ని సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చందు నాయక్, డీపీఓ రాజేంద్రప్రసాద్, మండల ప్రత్యేకాధికారులు జయరాజ్, శ్రీనివాస్, విజయ శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, కేశూరం, కృష్ణ మూర్తి, బ్రహ్మాజీ, విజయలక్ష్మి, ఇందిర, నాగరాజ్, కరుణ, ఆశాకుమారి నర్సయ్య, రజిని, భీమయ్య, డాక్టర్ సుమిత్ర, డాక్టర్ నవీన్, 40 బృందాల అధికారులు పాల్గొన్నారు.



విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ పోరాటం

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మెహేంది, ముగ్గుల పోటీలు
- ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కార్తీక్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్.

ఎస్ఎఫ్ఐ సమాజ మార్పు కోసం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటాలు చేయడమే కాకుండా విద్యార్థులను చైతన్యం చేయడంలో కూడా ముందుంటుందని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కార్తీక్ పేర్కొన్నారు. తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీ నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కార్తీక్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ సమాజ మార్పు కోసం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని నిత్యం పోరాటాలే కాకుండా విద్యార్థులలో చైతన్యం తేవడం కోసం కూడా ముందే ఉంటుందన్నారు. విద్యార్థులు కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. చదువుల్లో మాత్రమే కాదు ప్రతి రంగంలో ముందుండాలన్నారు. అమ్మాయిలందరూ కూడా ధైర్యంతో ముందు కదలాలని ఈ సంక్రాంతి సందర్భంగా కళాశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే ఈ ముగ్గుల పోటీలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. అలాగే పదవ తరగతి విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ టెన్త్ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఆడపిల్లను పుట్టనిద్దాం ఎదగనిద్దాం చదవనిద్దాం అనే నినాదంతో ఎస్ఎఫ్ఐ ముందుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రైవర్లు విధిగా కంటి పరీక్షలు చేయించుకోవాలి

- తూప్రాన్ ఎస్సై సురేష్ కుమార్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం వాహనాల డ్రైవర్లు తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని తూప్రాన్ ఎస్సై సురేష్ కుమార్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్, తూప్రాన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. తూప్రాన్ టోల్ ప్లాజా సమీపంలో జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్, తూప్రాన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి, సికింద్రాబాద్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తూప్రాన్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ సురేష్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తూప్రాన్ ఎస్.ఐ సురేష్ కుమార్ మాట్లాడుతూ వాహనదారుల కంటి చూపు సరిగా లేకపోవడం వల్ల కూడా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. కావున ప్రతి వాహనదారుడు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జీఎంఆర్ పోచంపల్లి హైవేస్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ అవగాహన లోపం కారణంగా చాలా మంది డ్రైవర్లు సంవత్సరానికి ఒకసారి కంటి పరీక్షలు చేయించుకోవడం విస్మరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఎస్.ఐ సురేశ్ కుమార్, పోలీస్ సిబ్బంది, జీఎంఆర్ పోచంపల్లి హైవేస్ సిబ్బంది నాగేశ్వరరావు, ప్రవీణ్ కుమార్, నారాయణన్ , పుష్పగిరి కంటి ఆసుపత్రి కోఆర్డినేటర్ వేణు ప్రసాద్, సిబ్బంది, ఫౌండేషన్ ఇంచార్జ్ శ్రీనివాస్, వాహనదారులు పాల్గొన్నారు.

కంటి వెలుగు పథకం చారిత్రాత్మకం

- రంగంపేటలో మినీ స్టేడియం ఏర్పాటుకు రూ.2 కోట్లు హామీ
- నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి



నవతెలంగాణ-కొల్చారం

కంటి వెలుగు పథకం చారిత్రాత్మకమని, ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగపరచుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి కోరారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. కంటి చూపుతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ శిబిరాలకు వచ్చి కంటి పరీక్షలు చేయించుకునేలా చూడాలని ప్రజా ప్రతినిధులు, అధికారులు బాధ్యత తీసుకోవాలని కోరారు. అలాగే కంటిలో లోపం ఉంటే వైద్యులు ఉచితంగా అద్దాలు ఇవ్వడంతోపాటు అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చేయిస్తారని తెలిపారు. అనంతరం రంగంపేటలో క్రికెట్ లీగ్ 2 పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. రంగంపేటలో అత్యధికంగా క్రీడాకారులు ఉన్నందున హర్షం వ్యక్తం చేస్తూ రెండు ఎకరాల ప్రభుత్వ స్థలం ఉన్నట్లయితే క్రికెట్ స్టేడియం నిర్మాణం కోసం రెండు కోట్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాకిటి శశిధర్ రెడ్డి, జెడ్పిటిసి మేఘమాల సంతోష్, ఎంపీపీ మంజుల కాశీనాథ్, బీఆర్ఎస్వీ నాయకులు సుధీర్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ తుక్కాపురం ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్, కొల్చారం సర్పంచ్ కరెంటు ఉమా రాజా గౌడ్, రంగంపేట సర్పంచ్ బండి సుజాత రమేష్, ఎంపీటీసీ గోకని మాధవి రాజా గౌడ్, ఉప సర్పంచ్ మచ్చ శ్రీనివాస్, మాదవి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును విజయవంతం చేయాలి

- ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

వెల్దుర్తి మండల వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ హనుమన్నగారి స్వరూప నరేందర్ రెడ్డి సూచించారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ హనుమన్నగారి స్వరూప నరేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి అధికారులు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి శిరీష ప్రజా ప్రతినిధులతో కలిసి కంటి వెలుగు వాల్‌పోస్టర్‌లను విడుదల చేశారు. అన్ని గ్రామాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హనుమన్నగారి సరూప నరేందర్ రెడ్డి, జెడ్పీటీసీ రమేష్ గౌడ్, ఎంపీడీవో జగదీశ్వర చారి, తహసీల్దార్ సురేష్ కుమార్, డాక్టర్ శిరీష , ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాపరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సర్పంచులు ఛాలెంజ్ గా తీసుకోవాలి

- ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-కౌడిపల్లి

గ్రామీణ ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగును గ్రామాల సర్పంచులు ఛాలెంజ్ గా తీసుకుని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మదన్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యం చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించి కంటి వెలుగును విజయవంతం చేయాలన్నారు. కంటి వెలుగు సెంటర్ల వద్ద ప్రజలకు తాగునీళ్లు, భోజనం టెంటు వసతులు కల్పించాలన్నారు. పేద ప్రజలకు కంటిచూపు అందించాలన్న ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. కంటి వెలుగు కార్యక్రమం 100 రోజులు ఉంటుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి వెలుగుకు మండలం నుంచి రెండు టీములుగా వైద్య సిబ్బంది నియమించామన్నారు. కంటి వెలుగులో వైద్య పరీక్షలు చేసి అద్దాలు అవసరమైన వారికి వెంటనే పంపిణీ చేస్తారన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయి బృందాలు కంటి వెలుగు కార్యక్రమాలను తనిఖీలు చేస్తారన్నారు. ప్రతి గ్రామంలో సర్పంచ్లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, అన్ని శాఖల అధికారులు విజయవంతం చేసి మండలాన్ని ముందంజలో ఉంచాలన్నారు. ఈ నెల 18న మండల కేంద్రమైన కౌడిపల్లి, జాజితాండాలో కంటి వెలుగు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రోడ్లపై కేజీవీల్ నడిస్తే కేసు నమోదు చేసి పదివేల పరిహారం విధించాలని ఈ విషయంలో ఎలాంటి వారైనా సరే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు నాయక్, జెడ్పీటీసీ కవిత, తహసిల్దార్ కమలాద్రి, పీహెచ్‌సీ డాక్టర్ శ్రీకాంత్, జిల్లా కోఆప్షన్ నెంబర్ మన్సూర్ కో ఆప్షన్ నెంబర్ హైమద్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామా గౌడ్, ఎంపీటీసీలు,సర్పంచులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి మూడు రోజులపాటు జాతర ఉత్సవాలు



- దేవాలయ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర మహెూత్సవాలు జాతర ఉత్సవాలను సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఆదివారం నుంచి మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు దేవాలయ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలను ఆలయ చైర్మన్ సురేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సుకన్య రమేష్, ఆలయ పూజారి సలాక ఆత్రేయ శర్మ ఆధ్వర్యంలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. జాతర ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు 15వ తేదీన ఉదయం పుణ్యావచనం, దేవత ఆహ్వానం, గణపతి పూజ, మహా రుద్రాభిషేకం, సాయంత్రం బోనాల బండ్ల ఊరేగింపు ఉంటుందన్నారు. భక్తులు తమ కోరికలు తీరినందుకు సమర్పించే బెల్లం వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నారు. రెండవ రోజు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, తదుపరి మధ్యాహ్నం స్వామివారి గోపాల కాలువలు, స్వామివారి ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. మూడవరోజు 17న ఉదయం 5 గంటల సమయంలో హెూమం, తదుపరి రథోత్సవం, మహాన్యాస పూర్వక రుద్ర అభిషేకంను నిర్వహించడం జరుగుతుందని చైర్మన్ సురేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్క గ్రామాల, సుదూర ప్రాంతాల నుంచి ఎంతోమంది భక్తులు విచ్చేస్తారని, వారందరికీ దర్శనం కల్పించేందుకు భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. దుకాణ సముదాల ఏర్పాట్లు కూడా జోరుగా జరుగుతున్నాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో జాతర ఉత్సవాలలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాలని చైర్మన్ సురేందర్ రెడ్డి కోరారు.

గ్రామాలలో శానిటేషన్, హరితహారంపై దృష్టి పెట్టాలి

- డీఎల్‌పీఓ



నవతెలంగాణ-చేగుంట

ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు శానిటేషన్, హరితహారంపై దృష్టి పెట్టాలని డీఎల్‌పీఓ శ్రీనివాస్ పేర్కొన్నారు. చేగుంట మండలం మక్క రాజుపేట గ్రామంలో శుక్రవారం పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం, 15 వేల నర్సరీ మొక్కల ప్లాంటేషన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శానిటేషన్, గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. గ్రామంలో శానిటేషన్‌పై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో శానిటేషన్‌పై, అలాగే హరితహారంపై దృష్టి కేంద్రీకరించాలని, గ్రామాల్లో తడి, పొడి చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని, ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు, ప్రజలకు అవగాహన కల్పించాలని వారు సూచించారు. హరితహారం మొక్కలను ఏపుగా పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్, సెక్రటరీ ఎల్లం, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ-చిన్నశంకరంపేట

మండలంలోని జంగరాయి బీటీ రోడ్డు నిర్మాణానికి మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జంగారాయి నుంచి శంకరంపేట వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.1.30 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. జేసీబీతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మి గోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ పట్లోరి మాధవి రాజు, పీఆర్ డీఈ పాండు రంగా రెడ్డి, ఏఇవిజయ్ కుమార్, స్థానిక సర్పంచ్ బందెల జ్యోతి ప్రభాకర్, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో మెదక్‌కు తృతీయ బహుమతి



నవతెలంగాణ-మెదక్ రూరల్

తెలంగాణ రాష్ట్ర టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 4 నుంచి 8 వరకు హైదరాబాద్ లోని బండ్లగూడ మహావీర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో జరిగిన టేబుల్ టెన్నిస్ రాష్ట్రస్థాయి పోటీలలో ఉమ్మడి మెదక్ జిల్లా తృతీయ బహుమతి సాధించడం పట్ల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ సంతోషం వ్యక్తం చేశారు. శుక్రవారం తన ఛాంబర్‌లో గెలుపొందిన క్రీడాకారులు గబ్బుల అర్నీత్, రవితేజ, అనిష్, కిషోర్, నరేష్‌లు, విశ్వేశ్వర్, శ్రీనివాస్ చారి, సాయి ప్రణీత్, నరేష్‌లకు మెడల్స్, సర్టిఫికెట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో ఉమ్మడి మెదక్ జిల్లాను ప్రథమ స్థానం తీసుకువచ్చేందుకు క్రీడాకారులు మరింత కృషి చేయాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ కె. ప్రభు, సభ్యులు మురళీధర్, జూలకంటి శ్రీనివాస్, జిల్లా యువజన క్రీడల అధికారి నాగరాజు, విశ్రాంత పిడి ఆనందం, అంబుడ్స్ మెన్ అడ్వకేట్ శిరిగ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచులు



నవతెలంగాణ-నిజాంపేట

మండలంలోని గ్రామాలకు సీసీ రోడ్ల కోసం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి నిధులను కేటాయించినందుకు మండలంలోని సర్పంచులు హైదరాబాదులోని ఆమె స్వగృహంలో ఎమ్మెల్యే దంపతులను కలిసి శాలువాలు కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రావిపల్లి అమర సేనా రెడ్డి మాట్లాడుతూ మండలాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఎమ్మెల్యే ప్రతి గ్రామానికి సీసీ రోడ్ల కోసం నిధులు కేటాయించారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనూష లక్ష్మీనరసింలు, తిప్పనగుల్ల సర్పంచ్ చంద్ర వర్ధిని యాదగిరి, నందిగామ సర్పంచ్ లద్ద ప్రీతి, బీఆర్ఎస్ నాయకులు వెంకటాపూర్ దయాకర్, నంద గోకుల్ సంతోష్, సురేష్, పంగ రాజు, రాజగోపాల్, లక్ష్మణ్, మావురం రాజు, పాల్గొన్నారు.

బీజేపీలో పలువురు వార్డు మెంబర్లు చేరిక



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని చిప్పల్ తుర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు వార్డు మెంబర్లు నాయకులు శుక్రవారం చిప్పల్ తుర్తి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. హైదరాబాదులో హుజురాబాద్ ఎమ్మెల్యే బీజేపీ చేరికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్, బీజేపీ రాష్ట్ర నాయకులు వల్లాస్ మల్లేష్ గౌడ్, బీజేపీలో చేరిన వారు కుమ్మరి బిక్షపతి, యాదగిరి, పెద్ద సురేష్, దన్ సింగ్, సాయిలు తదితరులు ఉన్నారు.



గజ్వేల్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 19 వ వార్డు కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజు అన్నారు. శుక్రవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గం మున్సిపల్ కేంద్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు తొలిదశలో రూ.23 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో బాగానే 19వ వార్డులో పనులు త్వరలోనే ప్రారంభిస్తామని ఆమె చెప్పారు. ప్రాధాన్యతగల పనులను గుర్తించినట్లు ఇవి మొదటి దశలో పూర్తి చేస్తామని ఆమె పేర్కొన్నారు. 2012లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ గా ఏర్పడ్డ గజ్వేల్‌ను గతంలో ఏ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తున్నారన్నారు. అభివృద్ధిలో ముందుకు తీసుకుపోతున్నమన్నారు. గజ్వేల్ అభివృద్ధిలో భాగంగా సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులు `జ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌కు రూ.23 కోట్లు మంజూరు చేస్తున్నట్లు వారు చెప్పారు. మహిళలకు పెద్దపీట వేస్తూ కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్టు, రైతుబంధు, రైతు బీమా తదితర పథకాలు అమలు చేస్తున్నారన్నారు.

మహిళల స్వయం సమృద్ధితో గ్రామీణ వికాసం



నవతెలంగాణ-తొగుట

స్వయం సమృద్ధితో గ్రామీణ వికాసం సాధ్యపడుతుందని సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ అన్నారు. మండలం గోవర్ధన గిరి మధిర గ్రామం చిన్న ముత్యంపేటలో చేతన గ్రామీణ వికాస సేవా సమితి, సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. దాతల సహకారంతో నాలుగు కుట్టుమిషన్ యంత్రాలను పంపిణీ చేశారు. నిరుద్యోగ యువతులకు స్వయం ఉపాధి కల్పించి, స్వయం సమృద్ధి వైపు నడిపించడం కోసం ఈ శిక్షణ కేంద్రం ప్రారంభించినట్లు తెలిపారు. కుట్టు శిక్షణ ఇవ్వడానికి ప్రత్యేక ట్రైనర్ ఏర్పాటు చేశామన్నారు ఉత్సాహంగా యువతులు, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రుక్మిణి, సామాజిక సమరసత వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ అరవింద్ కుమార్, ఉపాధ్యక్షు లు రాజశేఖర్ రెడ్డి, వడ్ల రాజు, మండల కన్వీనర్ యాదగిరి, లక్ష్మీనారాయణ, చేతన గ్రామీణ వికాస సేవ సమితి ప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు చిత్ర పటాలకు పాలాభిషేకం



- ఎంపీపీ శ్రీదేవి, జెడ్పీటీసీ శ్రీహరి గౌడ్

నవతెలంగాణ- సిద్దిపేట రూరల్

మట్టి రోడ్లు అన్ని బిటి రోడ్లుగా మార్చేందుకు మంత్రి హరీశ్‌రావు రూ.10.33 కోట్లను మంజూరు చేసినందుకు సిద్దిపేట రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీదేవి, జెడ్పీటీసీ శ్రీహరి గౌడ్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తూ గ్రామాలన్ని స్వచ్ఛ గ్రామ అభివృద్ధి పథంలో దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యాదయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఎర్ర యాదయ్య రైతు బంధు మండల కో ఆర్డినేటర్ మోహన్ రెడ్డి, సర్పంచులు హంసకేతన్ రెడ్డి, పల్లె నరేష్ గౌడు, రఘుత్తమ్ రెడ్డి, పరమేశ్వర్ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత క్రీడకారులు రాష్ట్ర స్థాయిలో రాణించాలి

- ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్
- కబడ్డీ కిట్లను అందజేత



నవతెలంగాణ-మర్కుక్

గ్రామీణ క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరుస్తూ రాష్ట్ర స్థాయిలో రాణించాలని ఏకలవ్య కబడ్డీ క్లబ్ అధ్యక్షులు, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దామరకుంట క్రీడాకారులకు కబడ్డీ కిట్లను, దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట కబడ్డీ అసోసియేషన్ అనుబంధంతో దుద్దెడ కబడ్డీ క్లబ్ సిద్దిపేట జిల్లా స్థాయి క్లబ్స్ ఇన్విటేషన్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కబడ్డీ పోటీలను మ్యాట్ పైన నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలను దుద్దెడ కబడ్డీ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 15,16 తేదీలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సర్పంచ్ గాయత్రి, బాల నర్సయ్య, ఏకలవ్య కబడ్డీ క్లబ్ ప్రధాన కార్యదర్శి అంగడి నరేంద్రబాబు, క్లబ్ ఉపాధ్యక్షులు పత్తి బాబు యాదవ్, దేవి రమేష్, ఉపసర్పంచ్ ఆంజనేయులు, కార్యదర్శి మహేష్ యాదవ్, సందీప్ యాదవ్, కార్యవర్గ సభ్యులు వెంకటేష్, గ్రామస్తులు బిక్షపతి, భానుచందర్, కనకయ్య తదితరులున్నారు.

ఠాక్రేని కలిసిన ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి



నవతెలంగాణ-దుబ్బాక

రెండు రోజుల పర్యటనలో భాగంగా హైదరాబాద్‌కు విచ్చేసిన కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ రావ్ ఠాక్రేను దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డుకు చెందిన ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర సెక్రటరీ వినయ్ కుమార్ యాదవ్ గురువారం గాంధీ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. దుబ్బాక నియోజకవర్గంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులను ఆయనకు వివరించారు. దుబ్బాకలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తీసుకోవాల్సిన అంశాల పట్ల మాణిక్ రావు ఠాక్రేకు వివరించారు.

సీఎంఆర్ఎఫ్‌తో పేదలను ఆదుకుంటున్న సీఎం



నవతెలంగాణ-చేర్యాల

వైద్య చికిత్సలు చేయించుకోలేని పేదలను సీఎంఆర్ఎఫ్‌తో సీఎం కేసీఆర్ ఆదుకుంటున్నారని బీఆర్ఎస్ యూత్ నాలుగు మండలాల ఇంచార్జి శివగారి అంజయ్య అన్నారు. చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన బీర్ల పోచయ్యకు సీఎంఆర్ఎఫ్ సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.24 వేల చెక్కును జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం పోచయ్యకు అంజయ్య అందజేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ఎవరయినా అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందితే ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకుంటే వారికి అవసరమైన సహాయాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ పట్టణ అధ్యక్షుడు యాట భిక్షపతి, కార్యదర్శి పచ్చిమడ్ల సాయికిరణ్ పాల్గొన్నారు.

ఘనంగా లయన్స్ వ్యవస్థాపకుని జయంతి వేడుకలు



నవతెలంగాణ-సిద్దిపేట

లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గంప రమేష్ అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. వివేకానంద నగర్ కాలనీలో అంగన్ వాడి పిల్లలకు పలకలు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. రంగదాంపల్లీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కింద కూర్చోవడానికి కవర్లను పంపిణీ చేశారు. అభయ జ్యోతి విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందజేశారు. ఈ కార్యక్రమాల్లో క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వినోద్ మోదాని, కొమురవెల్లి శేఖర్, రమేశ్ సభ్యులు జోజి, రామిని భాస్కర్, సురేశ్ కుమార్, నిర్మల, శ్రీనివాస్ రెడ్డి, కైలాసపతి, సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

నిధుల మంజూరు పట్ల ప్రజాప్రతినిధుల హర్షం



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు నారాయణరావుపేట మండల పరిధిలోని శ్రీ స్వయంభు బుగ్గ రాజరాజేశ్వరి స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పూసల కిషన్ ఆధ్వర్యంలో మండల ప్రజా ప్రతినిధులు సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నారాయణరావుపేట మండలంలో అన్ని గ్రామాలకు మట్టి రోడ్ల కు బిటి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులకు మండలం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సంతోష్ కుమార్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, సర్పంచులు కొంగరి నారాయణ, మాస శశి యాదగిరి, ఎంపిటిసిలు ఆకుల హరీష్, స్వప్న ప్రభాకర్, ఆలయ కమిటీ డైరెక్టర్లు చల్ల సంతోష్ రెడ్డి, పోతుల శ్రీనివాస్, ఆకులభాస్కర్, బాలేష్ గౌడ్, రాజనర్సు, కుంభాల సరళ సంతోష్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు దీకొండ భాస్కర్, మండల యువజన అధ్యక్షులు ఆకుల సతీష్, మండల కో ఆప్షన్ మెంబర్ అక్బర్ , మహేష్ రెడ్డి ,కొంగరి దేవరాజ్ ఎల్లేష్, రజినీకాంత్ రెడ్డి, రాజు, బాబు, కమల్ , పాల్గొన్నారు

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన నీల రాములు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా ఆయన కుటుంబాన్ని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు పిట్ల సత్యనారాయణ పరామర్శించారు. వారి కుటుంబానికి రూ. 3 వేల ఆర్థిక సాయం అందజేశారు. వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని, సహాయ సహకారాలు అందిస్తామని పిట్ల సత్యనారాయణ తెలిపారు. ఆయన వెంట ముదిరాజ్ సంఘం నాయకులు భోయిని లక్ష్మణ్, చెక్కల స్వామి తదితరులున్నారు.

కంటి వెలుగును విజయవంతం చేద్దాం







నవతెలంగాణ-తొగుట

18 సంవత్సరాలు, ఆపై వయసు కలిగిన ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు చేయించుకోవాలని వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కాన్గల్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమంలో ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రెండవసారి కంటి వెలుగు కార్యమాన్ని ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ప్రత్యేకంగా ఈ నెల 18వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కేసీఆర్ ప్రారంభిస్తున్నారని తెలిపారు. పరీక్షల అనంతరం అద్దాలు అవసరం ఉన్న వారికి ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని పేర్కొన్నారు. ఎక్కువగా కంటి ఇబ్బంది ఉన్న వారికి మరింత సమయం తీసుకొని వారికి కావాల్సిన సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రచార మాధ్యమాలతో, గ్రామాలలో డప్పు చాటింపు, మైక్‌ల ద్వారా అధికంగా ప్రచారం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాధవరెడ్డిగారి ప్రేమల చంద్ర రెడ్డి, ఉప సర్పంచ్ మల్లయ్య, వార్డు సభ్యులు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

కంటి వెలుగును విజయవంతం చేద్దామని గ్రామ సర్పంచులు బిక్షపతి నాయక్, పినకేశి శ్రీనివాస్ రెడ్డి కోరారు. శుక్రవారం నంగునూరు మండలంలోని జేపీ తండా, అంక్షాపూర్ రెండవ విడత కంటి వెలుగుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. నంగునూరు మండలంలో ఈ నెల 18 నుంచి ప్రారంభమయ్యే కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చికిత్సలు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కంటి వెలుగులో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు వైద్యం అందించే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వైద్య సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పాములపర్తి సర్పంచ్ తిర్మల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పాములపర్తి గ్రామ పంచాయతీ కార్యక్రమంలో కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, అంగన్ వాడి టీచర్లు, అశావర్కర్లు తదితరులున్నారు.

జాతీయ క్రీడలకు వేదికగా గజ్వేల్

- ఎఫ్‌డీసీచైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ -గజ్వేల్

త్వరలో జాతీయ క్రీడలకు గజ్వేల్ వేదికగా మారుతుందని దీనికి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టుతారని తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలో ఫుట్‌బాల్ మ్యాచ్ ఆయన ప్రారంభించారు. గజ్వేల్‌లో 28 ఎకరాలలో అన్ని క్రీడలకు సంబంధించిన నిర్మాణాలు జరుగుతాయని ఆయన చెప్పారు. సీఎం కేసీఆర్ దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో గజ్వేల్ ప్రాంతం నుంచి జాతీయ స్థాయిలో క్రీడాకారులు తయారు కావాలని ఆయన సూచించారు. రాబోయే రోజులలో గజ్వేల్ అంతర్జాతీయ క్రీడలకు నిలయంగా



మారుతోందన్నారు. కాబట్టి క్రీడాకారులు తమ క్రీడలలో ఉత్తమ నైపుణ్యం ప్రదర్శించి మంచి సత్ఫలితాలను సాధించాలనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని క్రీడాకారులు భావించాలన్నారు. క్రీడలు మానసిక శారీరక దృఢత్వానికి దోహదపడుతాయన్నారు. ఫ్రెండ్లీ మ్యాచ్ నిర్వహించిన నాగేష్ ను అభినందించారు. ఈ క్రీడలు సదాశివపేట వర్సెస్ గజ్వేల్ మధ్యన మ్యాచ్ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, భాగ్య లక్ష్మి దుర్గా ప్రసాద్, ఫుట్‌బాల్ క్లబ్ గౌరవాధ్యక్షులు గంగిశెట్టి రవీందర్, మార్కెట్ డైరెక్టర్ సయ్యద్ మతిన్,. అధ్యక్షులు ఎర్రవాడ నాగేష్, అహ్మద్, స్వామి చారి, ఎక్బాల్, జిలానీ, అశోక్ ప్రధాన కార్యదర్శి రాంగారి గణేష్ . కోశాధికారి గంగాల నరేష్ క్రీడాకారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ అవార్డ్స్ ప్రదర్శనలో కేజీబీవీ విద్యార్థిని శైలజ



- విద్యార్థినికి సత్కారం, మెమొంటో

నవతెలంగాణ-మర్కుక్

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక పర్యావరణ, ఇన్‌స్పైర్ అవార్డ్స్ ప్రదర్శనలో సిద్దిపేట జిల్లా మర్కుక్ కేజీబీవీ విద్యార్థిని బి. శైలజ ఎంపికైనట్లు ఎస్ఓ భాగ్యలక్ష్మి, గైడ్ టీచర్ కె.మంజుల తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మల్‌లో జరుగుతున్న రాష్ట్రస్థాయి 50వ వైజ్ఞానిక పర్యావరణ ప్రదర్శనలు, ఇన్‌స్పైర్ మానక్ -2023 ప్రదర్శనలో సిద్దిపేట జిల్లా నుంచి 17 ఇన్‌స్పైర్ ప్రదర్శనలను, 14 సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలను, ఒకటి టీచర్ ఎగ్జిబిట్, సెమినార్లో పాల్గొనడం జరిగిందన్నారు. ఈ ప్రదర్శనలో కేజీబీవీ మర్కుక్ విద్యార్థిని బి.శైలజ, కె.మంజుల గైడ్ టీచర్ సారథ్యంలో జాతీయ స్థాయికి ఎన్నికయ్యారన్నారు. రాష్ట్ర స్థాయి ప్రదర్శనలో పాల్గొని జాతీయస్థాయికి ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. జాతీయ స్థాయికి ఎన్నికైన విద్యార్థులను రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ, న్యాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ప్రశంసా పత్రాలు, మెమొంటోలతో సత్కరించారన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లి శ్రీనివాస్, జాతీయస్థాయికి ఎన్నికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

సీసీ రోడ్డు, వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం మార్కెట్ కమిటీ తొలి తీర్మానం



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ అధ్యక్షతన ఏఎంసీ పాలకవర్గం తొలిసారిగా శుక్రవారం సమావేశమయ్యారు. ముందుగా ఏఎంసి నూతన పాలకవర్గ ఏర్పాటుకు సహకరించిన సీఎం కేసీఆర్, ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు, మెదక్ పార్లమెంట్ సభ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం చైర్ పర్సన్ సిహెచ్.జ్యోతి కృష్ణ మాట్లాడుతూ, రైతుల శ్రేయస్సు కోసం చేపట్టాల్సిన పనులను వెంటనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. మార్కెట్ యార్డ్‌లో నూతనంగా సీసీ రోడ్డు నిర్మాణం, రైతులకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం తొలి తీర్మానం చేశారు. ఆ పనులను వెంటనే చేపడతామని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పాలకవర్గ సభ్యులు వెంటనే స్పందించి వారి సమస్య త్వరగా పరిష్కారమయ్యేలా కృషి చేద్దామని ఈ సందర్భంగా సభ్యులను కోరారు. ఈ సాధారణ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చెక్కపల్లి పద్మయ్య, ఏఎంసీ డైరెక్టర్లు, కార్యదర్శి జి.పరమేశ్వర్, సిబ్బంది గణేష్, పలువురు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలంలోని గట్ల మల్యాల, పాలమాకుల గ్రామాల్లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా శ్రమదానం నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధులు తిరుగుతూ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచులు తిప్పని రమేష్, పంగ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, ఆశా వర్కర్స్, ఏఎన్ఎంలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ఆడపడుచులకు ముగ్గుల పోటీలు

- ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్

నవతెలంగాణ-సిద్దిపేట

నియోజకవర్గంలోని ఆడపడుచులకు ముగ్గుల పోటీలను నిర్వహించనున్నట్లు, అంతరించిపోతున్న సాంప్రదాయాలకు పునర్ వైభవం తీసుకురావడానికి, తెలుగింటి ఆడపడుచులకు పండుగ వాతావరణం నెలకొల్పడానికి ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నామని ఆ సంస్థ చైర్మన్ చక్రధర్ గౌడ్, అరుషిక రెడ్డి లు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా (14, 15, 16) తమ ఇంటి ముంగిట్లో చుక్కల ముగ్గులు వేస్తూ ఒక నిమిషం వీడియోతో పాటు ముగ్గు పూర్తయ్యాక, ముగ్గుతో పాటు ఒక సెల్ఫీ ఫోటోను తమ వాట్సప్ 7997707172 నెంబర్‌కు చిరునామాతో పాటు, పూర్తి వివరాలను పంపించాలన్నారు. అందమైన ముగ్గులను ఎంపిక చేసి ఆకర్షణీయమైన బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. మొదటి బహుమతిగా రూ. 51,111 నగదు, రెండవ బహుమతిగా (ఇద్దరికి) రూ. 25,111 నగదు, మూడవ బహుమతిగా (పది మందికి) రూ. 11,111 నగదు, నాలుగవ బహుమతిగా (ఇరువై మందికి) రూ. 5,111 నగదుతో పాటు, వంద మంది ఆడపడుచులకు కన్సోలేషన్ బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. సేవ కార్యక్రమాలకు మా ఫౌండేషన్ ఎప్పుడు ముందు ఉంటుందన్నారు. ఆడపడుచులు ఈ ముగ్గుల పోటీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రైతుల ఖాతాలను బ్లాక్ లీస్టు నుంచి తొలగించాలి



నవతెలంగాణ-చేర్యాల

రైతుల ఖాతాలను బ్లాక్ లీస్టు నుంచి తొలగించాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని ఏపీజీబీ బ్యాంక్ కార్యాలయంలో మేనేజర్ శివ భారతికి రైతు సంఘం మండల కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డిలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రైతుబంధు తీసుకోకుండా రైతుల ఖాతాలను బ్యాంక్ మేనేజర్ బ్లాక్ లీస్టులో పెడుతున్నారన్నారు. రైతు బంధు, పీఎం కిసాన్‌తోపాటు వడ్లకు సంబంధించిన డబ్బులు రైతులు తీసుకోవడానికి బ్లాక్ లిస్టులో పెట్టిన రైతుల ఖాతాలను తొలగించి న్యాయం చేయాలని కోరారు. లేనియెడల రైతులను ఏకం చేసి బ్యాంక్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి, కడవెరుగు, పోతిరెడ్డిపల్లి గ్రామాల రైతులు పాల్గొన్నారు.

కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో బస్వాపూర్‌లో ముగ్గుల పోటీలు

- హాజరై విజేతలకు బహుమతులు అందజేసిన కోహెడ ఎంపీపీ కొక్కుల కీర్తి



నవతెలంగాణ-కోహెడ

కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలోని కరీంనగర్ డైరీ పాల కేంద్రం చైర్మన్ కొక్కుల రమేష్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని రంగు రంగుల ముగ్గులను మహిళలు వేశారు. అనంతరం ఎంపీపీ కీర్తి సురేష్, కార్యదర్శి నిహారిక, ఉపసర్పంచ్ పొన్నాల రాధిక ఎల్లయ్య ముగ్గులను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. అనంతరం ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ మాట్లాడుతూ ముగ్గుల పోటీ ఐక్యతకు ఆప్యాయతకు నిదర్శనమన్నారు. కరీంనగర్ పాల డైరీ వారు పాలు కొనుగోలు చేయడమే కాకుండా ప్రజల్లో సంస్కృతి సంప్రదాయాలు నిత్యం నిలబడే విధంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ సర్పంచ్ ఏడబోయిన సత్తయ్య, ఉప సర్పంచ్ పొన్నాల రాధిక బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి గూడూరు సునీత, రెండవ బహుమతి సుదగోని శశిర, మూడవ బహుమతి వడ్లూరి అశ్వినిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాటిపాముల శ్రీనివాస్, బీఆర్ఎస్ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు ఎండి ఇక్బాల్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ద్యావర శ్రీనివాస్, పాలెం శీను, తాటిపాముల కిషన్, కుర్ర చిన్న ఐలయ్య, తుపాకుల రవి, ఈగ శ్రీనివాస్, తాటిపాముల బాలరాజు, వార్డు సభ్యులు బండి సంపత్, భాస్కర్ కొక్కుల భాను, తాటిపాముల రాజేష్, అంగన్వాడీ టీచర్లు , ఆశ వర్కర్లు, గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

పంటలు పరిశీలించిన వ్యవసాయ అధికారులు



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని గండిపల్లి రెవెన్యూ పరిధిలో ఉన్న వివిధ గ్రామాల్లో పంటలను జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో ఏఏ పంటలు వేశారో అడిగి తెలుసుకున్నారు. పంటలకు ఏదైనా చీడపీడల సమస్యలు ఉన్నాయో పరిశీలించారు. అలాగే పంట వేసినా పంట నమోదు తప్పనిసరిగా చేయాలని మండల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్ , ఏఈఓ సింధుజ, రైతులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో కంది చేను దగ్ధం



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రానికి అనుబంధ గ్రామమైన పాపన్నపల్లికి చెందిన మహిళ రైతు దోనే ఈశ్వరమ్మ తన వ్యవసాయ భూమిలో సాగు చేసిన కంది చేను అనుమానాస్పద స్థితిలో దగ్ధమైంది. గత రెండు రోజుల క్రితం ఈశ్వరమ్మ తన కంది చేనును కోతకోసి భద్రపరచింది. శుక్రవారం ఉదయం వ్యవసాయ సాగు భూమి వద్దకు వెళ్లి చూడగా కంది చేను దగ్ధమై ఉందని బాధితురాలు ఈశ్వరమ్మ తెలిపారు. సుమారు 1.20 ఎకరం విస్తీర్ణంలో సాగు చేసిన కంది చేను దగ్ధమైందని మహిళ రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

తాజా క్రయవిక్రయాలకు ప్రోత్సకాలు



- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో ఫాసి గుర్తింపు పొందిన తర్వాత మార్కెట్లో తాజాగా క్రయవిక్రయాలు చేస్తున్న వారిని గుర్తించి తగిన బహుమతులు అందజేస్తున్నామని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం గజ్వేల్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్లో క్రయవిక్రయదారులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విక్రయించే అమ్మకందారులను గుర్తించి ప్రోత్సాహకంగా ఆర్థిక బహుమతిగా రూ.500 అందచేసి శాలువతో సత్కరించామన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఫాసి గుర్తింపు పొందిన మొదటి మార్కెట్‌గా గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిలిచిన విషయాన్ని ఆయన స్పష్టంచేశారు. ఆహార పదార్థాల స్వచ్ఛత ప్రమాణాలను నాణ్యతను పాటించాలని ఆయన సూచించారు. శుభ్రమైన, తాజా కూరగాయలు పండ్లను అమ్ముతున్నందుకు ప్రతి రెండు నెలలకు ఇలాంటి ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు దేశంలోనే ఎక్కడా లేని విధంగా గుర్తింపు ఉందని సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక శ్రద్ధతో గజ్వేల్ పట్టణములో అన్ని రకాల హంగులతో అత్యాధునికంగా నిర్మించి ఇచ్చారన్నారు. స్వచ్ఛమైన ఆహారపదార్థాలు, నాణ్యమైన సరుకులు విక్రయించి మార్కెట్‌కు మంచి పేరు తేవాలని ఆయన పేర్కొన్నారు. మార్కెట్ అభివృద్ధి కోసం అందరం కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వారి వెంట సూపర్వైజర్ మహిపాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మతీన్, ప్రవీణ్, వ్యాపారస్తులు ఉన్నారు.

క్రీడా పోటీలలో యువత ముందుండాలి



- ఎంపీపీ లకావత్ మానస సుభాష్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

క్రీడ పోటీలలో యువత ముందుండి ఉత్సాహంగా పాల్గొనాలని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ మండలంలోని వంగరామయపల్లి పరిధిలోని పుల్ నాయక్ తండాలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా యువత క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తారన్నారు. అనంతరం క్రికెట్ టీమ్‌లకు టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంగ విజయలక్ష్మి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామిరెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, భూక్య శ్రీనివాస్, భూక్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం

నవతెలంగాణ-గజ్వేల్

ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో గజ్వేల్ నియోజకవర్గంతో పాటు మున్సిపల్‌లో పార్టీని బలోపేతం చేస్తామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు, 11వ వార్డు కౌన్సిలర్ గంగిశెట్టి చందనా రవీందర్ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ తరపున సీఎం కేసీఆర్ మూడోసారి గజ్వేల్ నుంచి పోటీ చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి మంత్రి హరీశ్‌రావు, ఎఫ్‌డీసీ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో 20 వార్డుల్లో పార్టీ పటిష్టతకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గంకు ఎమ్మెల్యేగా ఉండటంతో గజ్వేల్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. 2024లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు. వార్డులో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వ పథకాలను వార్డులో ప్రతి ఇంటికి తీసుకుపోతున్నామన్నారు. అదేవిధంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి కంటి సమస్యలు ఉన్న వారిని గుర్తించి ప్రత్యేక శిబిరానికి తీసుకువచ్చి వారికి కావలసిన వైద్యం చేయిస్తామని ఆయన చెప్పారు.



మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి

నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని పాతూరు గ్రామానికి చెందిన చింతల నర్సింలు అనారోగ్యంతో బాధపడుతు గురువారం సాయంత్రం మృతి చెందాడు. శుక్రవారం మర్కుక్ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం చేయగా బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేశ్, ముదిరాజ్, మర్కుక్ మండల బీఆర్ఎస్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ఉప్పరి కృష్ణ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింలు లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు గణేష్ నాగరాజు తదితరులున్నారు .

చేబర్తి గ్రామంలో..

మండలంలోని చేబర్తి గ్రామానికి చెందిన బబ్బూరి శంకరమ్మ గురువారం మృతి చెందారు. శుక్రవారం మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు ఇచ్చిన రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి గ్రామ సర్పంచ్ ఎర్రబాగు అశోక్, ఉపసర్పంచ్ గుర్రాల స్వామిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బబ్బూరి రాములు గౌడ్ తదితరులున్నారు.

పాములపర్తిలో..

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన శివోల్ల ఎల్లవ్వ అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని మర్కుక్ ఎంపీపీ పాండుగౌడ్ పరామర్శించి, రూ. 4 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట కర్రోళ్ల నర్సింలు, దుబాషి బాలయ్య, నర్సింలు, ఊళ్లే యాదగిరి, బాలకృష్ణ, మల్లయ్య, మొద్దు చంద్రం తదితరులున్నారు.





ఉపాధ్యాయులకు సీసీఎల్ మంజూరు చేయాలి

నవతెలంగాణ కొండపాక

పదవ తరగతి విద్యార్థులకు సెలవు దినాల్లో బోధించిన ఉపాధ్యాయులకు సీసీఎల్ మంజూరు చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు జి తిరుపతి రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. టీపీటీఎఫ్ సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో డైరీ, క్యాలెండర్‌ను అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్‌రెడి, రామస్వామి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో, ఆదివారాల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు బోధించిన ఉపాధ్యాయుల సీసీఎల్‌లు మంజూరు చేయాలని డీఈఓను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సి హెచ్ విజేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్,రాష్ట్ర నాయకులు పొనమల్ల రాములు,ఆర్ పద్మయ్య,జానకి రాములు, మండల విద్యాధికారి నర్సింహారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎ.నర్సింహారెడ్డి,సుంచు నరేందర్,కే.రాంరెడ్డి,జిల్లా కార్యదర్శులు ర్యాకం మల్లేశం ,గూడూరి శివాజి నాయకులు కొండల్ రెడ్డి,మహేందర్,బాల్ రెడ్డి, సతీష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,బాల్ రాజు, షకీల్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే రఘునందన్ రావు

నవతెలంగాణ-మిరుదొడ్డి

ఇటీవల ప్రమాదవశత్తు యువరైతు మృతి చెందిన సంఘటన అక్బర్ పేట భూంపల్లి మండలం రుద్రారం గ్రామానికి చెందిన యువకుడు కరుణాకర్ అకాల మృతి బాధాకరమని ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. శుక్రవారం రుద్రారం గ్రామానికి చెందిన కర్ణాకర్ మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అధైర్యపడవద్దని బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే ఓదార్చారు. తల్లిదండ్రులకు ఆసరాగా నిలుస్తున్నాడనుకున్నా కొడుకు అకాల మరణం ఆ కుటుంబానికి తీరని దుఃఖం మిగిలించిందన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని మనో ధైర్యాన్ని కల్పించారు. అనంతరం బిజెపి శ్రేణులతో కలిసి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బిక్షపతి, రమేష్, అజయ్ పలువురు పాల్గొన్నారు. అనంతరం రుద్రారం గ్రామంలో ప్రమాదంలో కాలును కోల్పోయి ఇబ్బందులు పడుతున్న కోట గల మల్లయ్య ఇబ్బందులను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే రఘునందన్ రావు బాధితుడికి కృత్రిమ కాలు అందజేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని, శుక్రవారం బాధితుడికి కృత్రిమ కాలు ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం గ్రామంలోని నలుగురు దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాలు కావాలని విన్నవించడంతో ఉన్నతాధికారులకు మాట్లాడి దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాలు అందిస్తానని తెలిపారు. గ్రామాల్లో ఎవరికైనా ఇబ్బందులు సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని వెల్లడించారు.



18న ఖమ్మంలో కేసీఆర్ బహిరంగ సభ



నవతెలంగాణ- గజ్వేల్

సీఎం కేసీఆర్ సారథ్యంలో ఈ నెల 18వ తేదిన ఖమ్మంలో నిర్వహించే తొలి బీఆర్ఎస్ పార్టీ నిర్మాణం సభతో ఢిల్లీ నుంచి గల్లి వరకు బీజేపీలో వణుకు పుడుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షులు బెండ మధు, మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, నూనె కుమార్ యాదవ్‌లు అన్నారు. శుక్రవారం గజ్వేల్‌లో సీఎం మినీ క్యాంప్ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఖమ్మం బహిరంగ సభతో కులం, మతం పేరుతో, అబద్ధాల డ్రామాలాడుతున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలో పునాదులు కదులుతాయన్నారు. పేదలను దోచుకుంటూ పెద్దలకు పంచి పెడుతూ కార్పొరేట్ వ్యవస్థలకు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దించే రోజులు దగ్గరనే ఉన్నాయన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమన్నారు. దేశ ప్రజానీకం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుతున్నారని తెలిపారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

నవతెలంగాణ-తొగుట



మండలంలో శని వారం ఎమ్మెల్యే రఘునంద‌న్ రావు పర్యటించ నున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు చిక్కుడు చంద్రం తెలిపారు. పెద్ద మసాన్ పల్లి, ఎల్లా రెడ్డిపేట, తుక్కాపూర్, గుడికందుల, కాన్గల్, లింగాపూర్ గ్రామాలలో ఎమ్మెల్యే సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లను ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రారంభిం చనున్నారని ఆయన తెలిపారు. నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతి అందజేత

నవతెలంగాణ రేగోడు : జాతీయ క్రీడల్లో సందర్భంగా రెండు రోజులుగా రేగోడు పోలీస్ స్టేషన్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్, షటిల్ , చెస్ క్రీడల్లో గెలుపొందిన వారికి ఎస్ఐ సత్యనారాయణ శుక్రవారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు..

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-కొండపాక



కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పలువురికి మంజూరైన చెక్కులను బీఆర్ఎస్ నాయకుడు దేవస్థాన కమిటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి శుక్రవారం అందజేశారు. గ్రామానికి చెందిన మైరున్నిసాకు రూ16,000 , మహేశ్వరి కి రూ16,000 , లక్ష్మికి రూ 14,000, సిద్ధవ్వకు రూ16,000 చెక్కులను అందచేశారు. కూరేళ్ళ గోవర్ధన్ రెడ్డి. బోయిన శ్రీకాంత్, వంగ నర్సింలు పాల్గొన్నారు.

శనగలో ఎండు తెగులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

ఏడీఏ అనిల్ కుమార్

నవతెలంగాణ-మర్కుక్



శనగలో ఎండు తెగులు సోకకుండా తొలి దశలోనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏడీఏ అనిల్ కుమార్ సూచించారు. శుక్రవారం మండలంలోని శనగ పంటలను వేసిన రైతులతో కలిసి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనోత్పత్తి శనగ పంటల సాగు బాగున్నాయన్నారు. మర్కుక్ మండలంలో విత్తనోత్పత్తి శనగ పంటల సాగును 150 ఎకరాలలో సాగుచేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి రజినీకాంత్, రైతులు శంకర్ రెడ్డి తదితరులున్నారు.

రుణపథకాలతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

నవతెలంగాణ-బెజ్జంకి



ప్రభుత్వాలు అందజేస్తున్న స్వశక్తి రుణపథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎంపీపీ నిర్మల సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామానికి చెందిన కూన మంగవ్వకు మంజూరైన పీఎంఎఫ్ఎంఈ పిండి గిర్ని యూనిట్‌ను ఎంపీపీ నిర్మల, ఎంపీటీసీ కొలిపాక రాజు, ఏపీఎం నర్సయ్యతో కలిసి సర్పంచ్ టేకు తిరుపతి ప్రారంభించారు. వార్డ్ సభ్యులు హజరయ్యారు.

క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండలం చిన్న శివనూర్ గ్రామ సర్పంచ్ కొరారి అశోక్ తమ గ్రామం నుంచి నేషనల్ ఫ్రొబాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ఆర్థిక సహాయం చేశారు. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ నేషనల్ ఆటకు సెలెక్ట్ అయిన క్రీడాకారులకు వారి ఖర్చుల నిమిత్తం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు. పోటీల్లో గెలిచి ఊరు పేరు నిలబెట్టి ఆదర్శంగా నిలవాలన్నారు. క్రీడాకారులు అరవింద్ కుమార్, ధనుంజయ్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ భూములను కాపాడాలి

- వక్ఫ్ భూముల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు ఎంఏ సలీం

నవతెలంగాణ-టేక్మాల్



అన్యాక్రాంతం అవుతున్న టేక్మాల్ వక్ఫ్ భూములను కాపాడాలని టేక్మాల్ వక్ఫ్‌భూముల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు ఎంఎ సలీం కోరారు. శుక్రవారం. హైదరాబాద్ హజ్ హౌస్‌లో తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మహమ్మద్ సలీం ఉల్లా ఖాన్‌ను, కలిసి సన్మానించారు. అనంతరం టేక్మాల్ మండలానికి సంబంధించిన సర్వే నెంబర్ 1942, 1944, 1947, 1948 ,1949లలోని భూములలో అక్రమంగా వెంచర్లు, వేసి విక్రయిస్తున్నారన్నారు. రెవెన్యూ అధికారులు వెంచర్లకు వత్తాసు పలుకుతూ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. అక్రమంగా వెంచర్లు చేసి విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరగా, ఆయన సానుకూలంగా స్పందించి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ మాజీ జెడ్పీటీసీ ఎంఏ ముక్తార్, వాజిద్. తస్లీమ్, ఫారూఖ్, మూర్తుజ, తౌసిక్‌లు ఉన్నారు.

వెదజల్లే పద్ధతి ద్వారా రైతులకు అధిక లాభాలు



నవతెలంగాణ-మర్కుక్

వరిలో విత్తనం వెదజల్లే పద్ధతి ద్వారా రైతాంగానికి అనేక లాభాలున్నాయని మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మర్కుక్‌లో వేదసాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిలో విత్తనం వెదజల్లే నారుమడి పద్ధతిలో ఎకరాకు 25% 30 కేజీల విత్తనం అవసరం ఉంటుందన్నారు. నారు మడికి రూ. 2 వేలకు పైగా ఖర్చువుతుందన్నారు. వరినాటు కోసం కూలీలకు ఎకరానికి రూ.5 వేల నుంచి రూ. 6 వేలు ఖర్చు అవుతుందని, వెదజల్లే పద్ధతిలో వరి సాగుకు ఎకరాకు రూ. 6వేల నుంచి రూ. 8 వేల వరకు ఖర్చు మిగులుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి, రజినీకాంత్, విష్ణు వర్ధన్, రైతులు సూర్యే వెంకటేష్, సాయిరెడ్డి, గడ్డం ప్రసాద్ తదితరులున్నారు.

కంటి వెలుగుపై గ్రామాలలో అవగాహన



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి, బళ్ళ నాయక్ తండాలో శుక్రవారం కంటి చూపుపై పంచాయతీ కార్యదర్శులు, ఆశ కార్యకర్తలు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరికి కంటి చూపు ప్రధానమైనదని తెలిపారు. ప్రభుత్వం కంటి చూపుపై ఉచిత సేవలను అందిస్తుందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పోలవేణి లత సంపత్, రజిత, పంచాయతీ కార్యదర్శులు లలిత, నజియా, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాలపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని మాలపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీని శుక్రవారం హుస్నాబాద్ మండల అధ్యక్షుడు బంక చందు సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చందు మాట్లాడుతూ 2024లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి మహిళలు కృషి చేయాలని అన్నారు. గ్రామ శాఖ అధ్యక్షురాలుగా సొల్లుస్వప్న. ఉపాధ్యక్షురాలుగా వెన్న శ్రీమతి. ప్రధాన కార్యదర్శి పిట్టల మనోజ, కార్యదర్శిగా బత్తుల కవిత, మండల మహిళా కమిటీ మెంబర్స్ మేడి పద్మ, ప్రచార కార్యదర్శిగా భోజ నగ్మా, నీరటి సంగీత, సొల్లు రమ, కమిటీ గౌరవ సలహాదారులుగా బత్తుల లక్ష్మి, వెన్న స్వర్ణలతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ జయింట్ కన్వీనర్ వెన్న రాజు, భూత్ కన్వీనర్ బత్తుల కిషన్, చికట్ల పరుషరాములు, యూత్ మెంబర్ గొల్ల ప్రశాంత్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-జగదేవపూర్

ఉచితగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని శైలాగిరి ఆసుపత్రి డైరెక్టర్ యాదగిరి తెలిపారు. మండల కేంద్రంలో గల శైలాగిరి ఆసుపత్రిలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ శ్రవణ్ కుమార్ ఎంబీబీఎస్, నరాల వ్యాధి ప్రత్యేక నిపుణులు పాల్గొననున్నట్లు తెలిపారు. తలనొప్పి, మెడనొప్పి, నరాల బలహీనత, తిమ్మిరులు వంటి వ్యాధులకు చికిత్స అందించడం జరుగుతుందన్నారు. కావున పరిసర ప్రాంత ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ మొజాం మృతి

ఢిల్లీ నుంచి ఫోన్లో కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ

నవతెలంగాణ-తొగుట

లింగంపేటకు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ మొజాం (80) అకాల మరణం తనను ఎంతో కలిచి వేసిందని మెదక్ ఎంపీ, సిద్ధిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్నే ళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న సయ్యద్ మొజాం గురువారం మధ్యాహ్నం మృతి చెందారు. ఈ.విషయం తెలుసుకున్న ఎంపీ ఢిల్లీ నుంచి మొజాం కుమారుడు మిస్కిన్‌తో ఫోన్లో మాట్లాడి ఓదార్చారు. మొజాం మరణం పట్ల ప్రగాఢ సంతా పం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి సిద్ధిపేటలో పార్థివ దేహానికి గ్రామస్థులతో కలిసి నివాళు లర్పించారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాంగ నరసింహులు, గొడుగు అయిలయ్య, ధనంజయ, కర్ణాకర్, ధర్మయ్య, ఆంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య,వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,టీఆర్ఎస్ పార్టీ మాజీ మం డల అధ్య క్షుడు సిలివేరి మల్లారెడ్డి, తొగుట సర్పంచ్ పి.కొండ ల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మంగ రేణుక నర్సింలు, లింగాపూర్ మాజీ సర్పంచ్ కొత్త పల్లి సత్తయ్య,వివిధ పార్టీల నాయకులు, కార్య కర్తలు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

నవతెలంగాణ-దౌల్తాబాద్ : మండల పరిధిలోని కోనాయిపల్లి , దీపాయాం పల్లి, గొడుగుపల్లి, లింగయ పల్లి తాండ, అప్పాయిపల్లి, సూరంపల్లి, ముత్యంపేట, లింగరాజు పల్లి గ్రామాలలో శుక్రవారం దుబ్బాక శాసనసభ్యులు మాధవనేని రఘునందన్ రావు తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సురేందర్ రెడ్డి, దేవుడి లావణ్య నర్సింహారెడ్డి, సుగుణ యాదగిరి, బండి రాజు, కేత కనకరాజు, ఉపసర్పంచులు కేశబోయిన ప్రభాకర్, బొల్లం స్వామి , ఎంపీటీసీ వీరమల్ల మల్లేష్ , బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పోతరాజు కిషన్, నాయకులు భూపాల్ రెడ్డి,. రామస్వామి గౌడ్ ,ముత్యాల శ్రీనివాస్ , స్వామి , ఆంజనేయులు కౌకూరి యాదగిరి ,నరసింహులు , ప్రవీణ్,గణేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

మతోన్మాద శక్తులను ఓడించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

దేశంలో ప్రజల ఐక్యతను విడదీసి కులాల పేరుతో మతాల పేరుతో ప్రజల్ని విడదీస్తున్న మతోన్మాద శక్తులను వారి విధానాలను ఓడించాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కమిటీ సమావేశం పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన చుక్క రాములు మాట్లాడుతూ భారతదేశం లౌకిక దేశమని రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించారన్నారు. కానీ వాటిని తుంగలో తొక్కి ప్రజల హక్కులను హరించి వేసి కులాల పేరుతో మతాల పేరుతో ప్రజల్ని విడదీసి మతోన్మాద విధానాలను అనుసరిస్తున్నారన్నారు. దీని వల్ల జాతి ఐక్యతకు విఘాతం ఏర్పడుతుందని అన్నారు. దేశంలో దళితులు మైనార్టీలు సామాజికంగా అణగారిన వర్గాలపై రోజురోజుకు దాడులు మహిళలపై హత్యలు అత్యాచారాలు పెరిగిపోతున్నాయన్నారు. ప్రజల ఆచారాలు వ్యవహారాలపై కట్టుబాట్లపై ధరించే దుస్తులపై ఆంక్షలు విధిస్తూ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారన్నారు. తినే ఆహారంపై కూడా ఆంక్షలు పెట్టి దాడులు చేయడం దేశంలో మతోన్మాదుల చర్యలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలన్నింటిని కేంద్రం తన గుప్పిట్లో పెట్టుకుని వారి స్వయం నిర్ణయాలు కూడా హరించి వేయడం రాజ్యాంగంపై దాడి చేయడమేనన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్ శక్తులకు అప్పగించి కార్మిక హక్కులన్నింటిని కాల రాస్తున్నారని పోరాడి సాధించుకున్న హక్కులను కూడా హరించివేసి పెట్టుబడుదారుల ప్రయోజనాల నెరవేర్చే విధంగా రాజ్యాంగంలో సవరణలు చేస్తున్నారని ఇది దేశంలో పేదల పైన కార్మిక వర్గంపైన దాడి చేయడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన ఈ దేశంలో ప్రజలందరూ ఐక్యమత్యంగా సోదర భావంతో ఉన్న ఈ దేశంలో మతసామరస్యాన్ని కాపాడాలని పెద్ద ఎత్తున క్షేత్రస్థాయిలో ప్రజా పోరాటాలకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటాలకు సన్నద్ధం చేస్తున్నామని తెలిపారు. సరళీకృత ఆర్థిక విధానాలు అనుసరిస్తూ ప్రజలపై భారాలు మోపుతున్నారని నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, పేదలు వాడుకునే అన్ని రకాల సరుకులపై విపరీతమైన పన్నులు వేస్తూ, చివరికి పసిపిల్లలు తాగే పాలపై కూడా జీఎస్టీ వేసి వసూలు చేయడం పేదల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశాన్ని తాకట్టు పెట్టే విధానాలను ప్రసాదించుకోవాలని, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని, ప్రజలపై వేస్తున్న ధారాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజల్ని ఐక్య చేసి ప్రజా పోరాటాలకు రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. ఈ పోరాటానికి ప్రజలు బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, దాసరి కళావతి, సందబోయిన ఎల్లయ్య, శెట్టిపల్లి సత్తిరెడ్డి, గోడ్డు బర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో, చొప్పరి రవికుమార్, బండ కింది అరుణ్ కుమార్, తిప్పారపు శ్రీనివాస్, దాసరి ప్రశాంత్, సింగిరెడ్డి నవీన పాల్గొన్నారు.

మంత్రి హరీష్ రావు సర్ ఉత్తరం పంపిండు

బిడ్డ మంచిగ చదుకోవాలి....



మంత్రి పంపిన ఉత్తరం చదివి ఆనందం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

నవతెలంగాణ-సిద్దిపేట

" మీ పిల్లల భవిష్యత్తు అందించేందుకు మీ శ్రమ వేల కట్టలేనిది...పిల్లలకు నాణ్యమైన విద్య అందితేనే వారి భవిష్యత్తు బాగుటుంది .. విద్యార్థులు జీవితంలో పదవ తరగతి కీలకమైనది..వారి భవిష్యత్తుకు పునాదులు వేశే వార్షిక పరిక్షలు సమీపిస్తున్నవి..." అనే మంత్రి మాటకు... " మాలో స్ఫూర్తి నింపాయి... మా పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని ..పెంచాయి..చదవాలి అనే తపనను కలిగించింది" ... అని పదవ తరగతి విద్యార్థులు తల్లిదండ్రులు మోహల్లో ఆనందం వెల్లువెరుస్తున్నాయ్..

ఇటీవల ఆర్థిక ,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు పదవ తరగతి ఉత్తీర్ణతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాదించే దిశగా ప్రతి పాఠశాల పై జిల్లా స్థాయిలో రెండుసార్లు సమీక్షా నిర్వహించారు. ఉపాద్యాయులకు ఎంత బాధ్యత ఉందొ... దాని మూలంగా ప్రజలకు ప్రభుత్వ పాఠశాలపై నమ్మకం పెరిగింది, అందుకు విద్యార్థులు తల్లిదండ్రులకు బాధ్యత పెంచాలి అని... వారి పిల్లలను ఉత్తమ ఫలితాలు సాధించాలనీ, చదివించే దిశగా అడుగులు వేయాలని మంత్రి హరీశ్‌రావు నూతన ఒరవడికి శ్రీకారాం చుట్టారు. పదవ తరగతి విద్యార్థులు ఇంటింటికి వారి తల్లిదండ్రులకు ఉత్తరం చేర వేశారు. జిల్లావ్యాప్తంగా సుమారు 14 వేల మంది పదో తరగతి చదువుతున్న విద్యార్థుల ఇంటికి మంత్రి ఉత్తరాలను పంపించారు. ఆ విద్యార్థులు తల్లి తండ్రుల్లో ఆనందం వెల్లువిరిసి.. మంత్రి హరీశ్‌రావు మా పిల్లలపై చూపిస్తున్న శ్రద్ధ పై ముగ్దుల్లయ్యారు.. దండల య్య....మాకు నువ్ ఉండాలయ్య... " ఒక గురువుల..ఒక తండ్రిల...ఒక అన్నల.. ఒక కొడుకులా మాకు మనోధైర్యం ఇచ్చారు... మా పిల్లల భవిష్యత్తుకు పునాది వేశారు ..మీరు పంపిన ఉత్తరం మాలో మా పిల్లల్లో ఉత్తమ ఫలితాలను సాధించే ఒక ఆత్మవిశ్వాసాన్ని నింపారు......అని ఆనందం వ్యక్తం చేసారు...మీరు పంపిన ఉత్తరంతో మా బిడ్డ మంచిగా చదివి ఉత్తీర్ణత సాధించి మిమ్మల్ని కలుస్తాం అని వారి మాటల్లో చెప్పారు. నారాయణరావుపేట మండలంలోని గుర్రాలగొంది గ్రామంలో శుక్రవారం మంత్రి హరీశ్‌రావు పంపించిన ఉత్తరాలు విద్యార్థుల తల్లిదండ్రులకు అందడంతో వాటిని చూసుకుంటూ ఆనందంలో మునిగిపోయారు.

ఆటో వాలా ...ఆట విడుపు...



నవ తెలంగాణ - సిద్దిపేట

నిత్యం ఉపాధి కొరకు జీవనం సాగించే ..నిత్యం ఉపాధి ప్రయాణ కార్మికులు ఆటో కార్మికులు. రోజూ ప్రయాణంతో బిజీగా ఉంటే అటో వాల అడవిడుపు కోరుకున్నారు. మానసిక ప్రశాంతతకు వారిలో వుండే క్రీడా నైపుణ్యం పెంచుకోవాల్ని మంత్రి హరీశ్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటో కో ఆపరేట్ సొసైటీ ఆధ్వర్యంలో సిద్దిపేట క్రికెట్ స్టేడియంలో మూడు రోజుల పాటు క్రికెట్ మ్యాచ్ లు ఆడుతున్నారు. మొత్తంగా 12 టీమ్స్ పాల్గొనగా, శుక్రవారం సెమి ఫైనల్స్ కు పోటీలు చేరాయని సొసైటీ అధ్యక్షుడు , రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు పాల సాయిరాం అన్నారు. మంత్రి హరీశ్‌రావు ఆటో కార్మికులకు, వారి కుటుంబాలు ఆత్మవిశ్వాసంతో బ్రతకాలనీ, వారి కాళ్ళ మీద వారు బ్రతకాలనే దాతృత్వంతో..సహృదయంతో ఆటో కో ఆపరేట్ సొసైటీ ఏర్పాటు చేశారని తెలిపారు. వారికి ఉన్న పని ఒత్తిడి... ప్రశాంతత కు దోహదపడ ేలా క్రీడలు ఎంతో ఉపయోగ పడుతాయన్నారు. అందులో భాగంగా సిద్దిపేట ఆటో కార్మికుల కు క్రికెట్ టోర్నీ ఏర్పాటు చేసామన్నారు.ఉదయం పట్టణ వన్ టౌన్ సీఐ భిక్షపతి, టూ టౌన్ సిఐ రవి కుమార్, రూరల్ సిఐ జానకిరాములు పాల్గొని వారికి మెలకువలు, సూచనలు తెలియజేశారు.

కుటుంబాలకు అండగా ఉంటాం

నవతెలంగాణ-రాయపోల్

బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని అధైర్యపడవద్దని దుబ్బాక శాసనసభ్యులు మాధవనేని రఘునందన్ రావు అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలంలోని అనాజీపూర్ గ్రామంలో బిజెపి గ్రామ అధ్యక్షులు నీల తిరుపతి వారి తండ్రి నీల సాయిలు మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. సాయిలు అంత్యక్రియలో పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మాదాసు వెంకట గౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మంకిడి స్వామి, ఎస్సీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గజ్వేల్ రామచంద్రం, సీనియర్ నాయకులు రాజా గౌడ్, నీల స్వామి, చంద్రం, హరికృష్ణ, వేణు, రామస్వామి గౌడ్, కుమ్మరి నర్సింహులు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ కొమురవెల్లి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతు న్న రెండో విడుత కంటి వెలుగునుసద్వినియోగం చేసుకోవాలని అయినాపూర్ సర్పంచ్ చెరుకు రమణా రెడ్డి అన్నారు.శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాల యంలో గ్రామపంచాయతీ వార్డుమెంబర్లు,గ్రామ స్థాయి ఉద్యోగులకు కంటివెలుగు పై అవగహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బంగారు బాలరాజు. వార్డు సభ్యులు,నర్సింహులు,ఆష్లాషా, ఏర్పుల కృష్ణ, సున్నం కనుకయ్య, కుక్కల అశోక్, తేలుఇస్తారి పాల్గోన్నారు.

ఉపాధ్యాయునిపై దాడి చేసిన వారిని శిక్షించాలి

నవ తెలంగాణ-సిద్దిపేట : నిజాంబాద్ జిల్లా కోటగిరి ఉన్నత పాఠశాల లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యా యుడు మల్లికార్జున పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని నవజీవన్ ఎంప్లాయ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు కనకయ్య ప్రభుత్వాన్ని కోరారు. న్యూస్ ప్రధాన కార్యదర్శి శివయ్య, నాయకులు బదిరాజు, రామచంద్రం, స్వామి, యాదయ్య, నరసింలు , బాలకిషన్, నవీన్ పాల్గొన్నారు.